## కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ

పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దేశ జనాభాలో దాదాపు సగం మంది, అంటే 44.7 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని ప్రపంచ బ్యాంకు తాజా నివేదికలో వెల్లడించడం అక్కడి దయనీయ పరిస్థితులకు అద్దం పడుతోంది. రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పడిపోతున్న పారిశ్రామిక ఉత్పత్తి వంటి సమస్యలు దేశాన్ని ప్రమాదకర స్థితికి చేర్చాయి.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | శుక్రవారం | 22-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:153 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## నోటీసులు సరైన
# విధానంలో ఇవ్వలేదు

- కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లపై హైకోర్టులో వాదనలు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు
- కేసీఆర్ తరపున వాదనలు వినిపించిన సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదన్న కేసీఆర్ తరపు న్యాయవాది

హైదరాబాద్,ఆగస్టు21,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్ తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని కోర్టుకు తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని అన్నారు.

## 365 రోజులూ గోదావరి నీళ్లు
# వచ్చేలా చేస్తాం



- గోదావరి నదీ జలాలతో మూసీ నది ఏడాదంతా పారేలా చేస్తాం
- మూసి సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందే
- మూసీ పరీవాహక ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తాం
- పాల్గొన్న మహేందర్‌రెడ్డి, పొంగులేటి, శ్రీధర్ బాబు తదితరులు

- ఇంటిగ్రేటెడ్ సబ్రిజ్ స్టార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

గచ్చిబౌలి: గోదావరి నదీ జలాలతో మూసీ నది ఏడాదంతా పారేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించారు. గోదావరి నుంచి 35 టీఎంసీల నీటిని గండిపేట, హిమాయత్సాగర్కు తరలించి 365 రోజులూ మూసీ నది స్వచ్ఛమైన నీటితో ప్రవహించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మూసి సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, మెట్రో రైల్ విస్తరణతో హైదరాబాద్లో రాత్రి సమయంలో కూడా మూసీ పరీవాహక ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తా మని చెప్పారు?బుధవారం గచ్చిబౌలిలోని తాలింలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దుతామని తెలిపారు. 1994 నుంచి 2014 వరకు పనిచేసిన ముఖ్యమంత్రులు హైదరాబాద్ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు.



## పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్
# నోటీసులు

- కీలక నిర్ణయం తీసుకొనున్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్
- సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు త్వరలో నోటీసులు
- ఏజీ, న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన స్పీకర్




## బీసీలను వేధించే అధికారులను
# వదిలిపెట్టం

- బీసీల కోసం కొత్త పార్టీ.. తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లు రెడ్డి, వెలమ పార్టీలని తీన్మార్ మల్లన్న విమర్శ
- బీసీలకే ముఖ్యమంత్రి, మంత్రి పదవులు దక్కాలన్నదే తన లక్ష్యమని వెల్లడి




## మియాపూర్‌లో
# విషాదం..

- ఒకే కుటుంబంలోని ఐదుగురి అనుమానాస్పద మృతి
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు
- మృతులలో రెండేళ్ల చిన్నారి కూడా
- పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆసుపత్రికి మృతదేహాల తరలింపు
- స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు


## జీఎస్టీలో సమూల సంస్కరణలకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

- నాలుగు శ్లాబుల స్థానంలో ఇకపై రెండే పన్ను రేట్లు
- రద్దు కానున్న 12%, 28% జీఎస్టీ శ్లాబులు
- 5%, 18% శ్లాబుల్లోకే చాలా వస్తువుల బదిలీ
- విలాసవంతమైన కార్లపై 40% పన్నుకు సిఫార్సు
- మంత్రుల బృందం సమావేశంలో కీలక అంగీకారం




న్యూఢిల్లీ,ఆగస్టు21,(నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానంలో భారీ మార్పులకు రంగం సిద్ధమైంది. సామాన్యులు, వ్యాపారులకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేసే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు ప్రధాన శ్లాబులను మాత్రమే అమలు చేయాలని రాష్ట్రాల మంత్రుల బృందం (జీవోఎం) సూత్రప్రాయంగా అంగీకరించింది. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ సంస్కరణలు అమల్లోకి వస్తే అనేక వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది.ప్రస్తుతం జీఎస్టీలో 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం చొప్పున నాలుగు పన్ను రేట్లు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల ప్రకారం, 12 శాతం, 28 శాతం శ్లాబులను పూర్తిగా తొలగిస్తారు. ఇకపై చాలా వరకు వస్తువులు, సేవలు 5 శాతం లేదా 18 శాతం పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ మార్పుల వల్ల 12 శాతం శ్లాబులో ఉన్న దాదాపు 99 శాతం వస్తువులు 5% శ్లాబులోకి, అదేవిధంగా, 28% పన్ను పరిధిలో ఉన్న సుమారు 90% వస్తువులు 18% శ్లాబులోకి రానున్నాయి.




## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న
# కృష్ణా, గోదావరి

- ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5,05,976 క్యూసెక్కులు
- ధవళేశ్వరం ప్రాజెక్టు నుంచి 9,84,339 క్యూసెక్కుల వరద సముద్రంలోకి
- ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

## మేడారం మహా జాతరకు
# భారీగా నిధులు..

- రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్
- జాతరకు 5 నెలల ముందే నిధుల విడుదల
- 2024 జాతర కంటే రూ. 45 కోట్లు అధికం
- వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర
- కోటిన్నరకు పైగా భక్తులు వస్తారని అంచనా



తెలంగాణలో జరిగే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతరకు ఐదు నెలల ముందే భారీగా నిధులు విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026లో జరగనున్న మేడారం జాతర ఏర్పాట్ల కోసం రూ. 150 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు ఈ మహా జాతర జరగనుంది.




## కోపేహెచ్‌బీలో భూమికి
# రికార్డు ధర..

- ఎకరం ఏకంగా రూ. 70 కోట్లు
- ఈ-వేలం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి రూ. 547 కోట్ల భారీ ఆదాయం
- మూడు గంటల పాటు సాగిన హోరాహోరీ వేలం పాట
- పేదల ఇళ్ల నిర్మాణం కోసం ఈ నిధుల వినియోగం
- రాజీవ్ స్వగృహ టవర్ల అమ్మకంతో మరో రూ. 70 కోట్లు

## యూరియా కొరతకు
# కేంద్రమే కారణం

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ కుట్ర అని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని మండిపాటు
- రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్,ఆగస్టు21,(నిజం చెపుతాం)

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు యూరియా సంక్షోభాన్ని సృష్టిస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తెలంగాణకు యూరియా కేటాయింపుల విషయంలో కేంద్రం తీవ్ర వివక్ష చూపుతోందని తుమ్మల విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై గత కొన్ని నెలలుగా కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

# పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణలోని పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. న్యాయ సలహా తీసుకున్న అనంతరం ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని, వారిపై భారత రాజ్యాంగంలోని ఫిరాయింపు నిరోధక చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 25న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అడ్వొకేట్ జనరల్‌తో పాటు సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఆ తరువాతనే ఆయా ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో వీరందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకున్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# బీసీల కోసం కొత్త పార్టీ..

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ ఆవిర్భవించనుంది. బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా త్వరలో ఒక కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమయ్యాయని, బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కేవలం రెడ్డి, వెలమల పార్టీలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. బీసీల ఓట్లతో గెలిచి, పదవులు మాత్రం వారే అనుభవిస్తున్నారని విమర్శించారు. ఇకపై ఆ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే బీసీల కోసం ప్రత్యేక రాజకీయ పార్టీ రాబోతోందని స్పష్టం చేశారు.”బీసీల ఆత్మగౌరవ జెండా ఎగరవేయాల్సిన సమయం వచ్చింది. మన టికెట్లు మనమే ఇచ్చుకుని, మన పదవులు మనమే పంచుకుందాం” అని సభకు హాజరైన వారికి మల్లన్న పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రులు, మున్సిపల్ చైర్మన్ల వంటి కీలక పదవుల్లో బీసీలే ఉండాలన్నది తమ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మంచిర్యాలలో బీసీ బిడ్డలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్న అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. “బీసీలపై ఈగ వాలినా రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తా. అలాంటి అధి

# ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దాదాపు 15 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోంది. కృష్ణానది నుంచి దాదాపు 5 లక్షల క్యూసెక్కులు, గోదావరి నుంచి సుమారు 10 లక్షల క్యూసెక్కులు సముద్రం పాలవుతోంది. కృష్ణానది వరద ప్రభావంతో విజయవాడ ప్రకాశం బ్యారేజీకి నీరు భారీగా చేరుతోంది. ప్రస్తుతం (గురువారం ఉదయానికి) ఇన్‌ఫ్లో 5,05,976 క్యూసెక్కులు ఉండగా అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. నిన్న రాత్రి 10 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 48 అడుగులు కాగా.. గురువారం ఉదయానికి 50.8 అడుగుల మేర ప్రవహిస్తోంది. ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరి పలు మండలాల్లోని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం వద్ద కల్యాణ కట్ట ప్రాంతం వరకు వరద నీరు చేరింది. స్నానఘట్టాల ప్రాంతంలోని చాలా మెట్లు, విద్యుత్ స్తంభాలు నీటిలో మునిగిపోయాయి. ఇక ధవళేశ్వరం వద్ద 9,84,339 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవగా.. అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఆనకట్ట వద్ద 11.9 అడుగుల నీటి మట్టం నమోదైంది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. నదీ పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# మియాపూర్‌లో విషాదం..

హైదరాబాద్‌లోని మియాపూర్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మక్త మహబూబ్‌పేటలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మరణించారు. మృతులలో రెండేళ్ల చిన్నారి కూడా ఉండటం చుట్టుపక్కల వారిని కంటతడి పెట్టిస్తోంది. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంట్లో మృతదేహాలను పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పసికందును చంపేసి మిగిలిన కుటుంబ సభ్యులు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. అయితే, ఈ దారుణానికి కారణమేంటనే విషయం తెలియరాలేదని, ఘటనా స్థలంలో ఎలాంటి లేఖ లభించలేదని సమాచారం. మరణించిన వారిని లక్ష్మయ్య (60), వెంకటమ్మ(55), అనిల్ (32), కవిత (24), అప్పు (2) గా గుర్తించారు. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలి నుంచి హైదరాబాద్ కు ఈ కుటుంబం వలస వచ్చిందని పోలీసులు తెలిపారు.

# కేపీహెచ్‌బీలో భూమికి రికార్డు ధర..

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మరోసారి భూమి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ (కేపీహెచ్‌బీ) ప్రాంతంలో ఎకరం భూమి ఏకంగా రూ. 70 కోట్లు పలికింది. తెలంగాణ హౌసింగ్ బోర్డ్ బుధవారం నిర్వహించిన ఈ-వేలంలో ఈ అరుదైన రికార్డు నమోదైంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి ఒక్కరోజే రూ. 547 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. వివరాల్లోకి వెళితే.. కేపీహెచ్‌బీలో ఉన్న 7.8 ఎకరాల ప్రభుత్వ భూమిని విక్రయించేందుకు హౌసింగ్ బోర్డ్ గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసింది. ఎకరాకు కనీస ధరగా రూ. 40 కోట్లు నిర్ణయించగా, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల నుంచి తీవ్రమైన పోటీ ఎదురైంది. సుమారు మూడు గంటల పాటు హోరాహోరీగా సాగిన ఈ-వేలంలో బిడ్ ధర 46 సార్లు పెరిగింది. చివరికి, ప్రముఖ నిర్మాణ సంస్థ గోద్రెజ్ ప్రాపర్టీస్ ఎకరాకు రూ. 70 కోట్ల చొప్పున ఈ భూమిని దక్కించుకుంది. ఈ వేలంలో గోద్రెజ్‌తో పాటు అరోబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, అశోకా బిల్డర్స్ వంటి దిగ్గజ సంస్థలు కూడా పాల్గొన్నాయని హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వి.పి. గౌతమ్ వెల్లడించారు.


# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్

వలిగొండ ఆగస్టు 21 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన గుండు మల్లేష్ కొన్ని నెలల క్రితం ఆయనకు యాక్సిడెంట్ అవ్వడం వలన అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆర్థిక సాయంగా ఐదు వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలువర్తి గ్రామ ప్రముఖులు, ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డుల పంపిణి..

తుర్కపల్లి, ఆగస్టు 21(నిజం చెపుతాం) : గురువారం రోజున తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ దేశ్య నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ నూతన రేషన్ కార్డు పంపిణి కార్యక్రమం శుక్రవారం 22 వ తారీకు నా మధ్యాహ్నం 1 గంటలకు తుర్కపల్లి మండల కేంద్రం లో గల రంగ ఫంక్షన్ హాల్ లో ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పంపిణి చేస్తారని... నూతన రేషన్ కార్డు లబ్దిదారులు అందరు ఈ కార్యక్రమనికి హాజరు అయి రేషన్ తీసుకోవలి అని అన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి

**- సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్.**



తుర్కపల్లి, ఆగస్టు 21(నిజం చెపుతాం) :సిపిఎం పార్టీ పోరు బాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ ములకలపల్లి గ్రామంలో ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి ములకలపల్లి గ్రామం మీదుగా గొల్లగూడెం వరకు వేయాల్సిన బీటీ రోడ్డు టెండర్ అయి రెండు సంవత్సరాలు గడుస్తున్న.......ఇప్పటి వరకు కలవట్టులు మాత్రమే కట్టి మట్టి కుప్పలు పోసి వదిలేయడం జరిగిందన్నారు. ములకలపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామ కు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం రింగులు తోటి నిర్మించడం వల్ల బ్రిడ్జి చాలా లోతులో ఉండి ఇటువైపు రోడ్డు అటువైపు రోడ్డు చాలా హైట్ లో ఉండి భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ రోడ్డు మార్గం సరిగా లేకపోవడం వలన గంగారం తండా కీమ తండా బొజ్జ తండా దేవోజితండా రామోజీ తండా ప్రజలు ప్రతినిత్యం వాహనాలను వారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడుపుతూ ప్రయాణం చేస్తున్నారని... ఈ బీటీ రోడ్డును అధికారులు ప్రభుత్వం కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య,ములకలపల్లి శాఖ కార్యదర్శి గుండెబోయిన వెంకటేశం,నాయకులు సిల్వర్ పెంటయ్య,కోట నాగరాజు,మాజీ సర్పంచ్ గుండెబోయిన కృష్ణమూర్తి,కసరబోయిన కనకరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ ఎస్సై విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 21(నిజం న్యూస్)కొత్తగూడ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇమ్మడి రాజ్ కుమార్ గారు ఈ రోజు %గ్రానూ% ఓటాయి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇస్తూ,“ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులు. అందువల్ల బాల్యదశ నుంచే మంచి నడవడిక, క్రమశిక్షణ అలవాటు చేసుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మంచి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలి” అని సూచించారు. అలాగే పోక్సో చట్టం, డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా కోటేశ్వర్, ఆంగ్ల ఉపాధ్యాయుడు వనప్రేమి డా. పులుసం సాంబయ్య, గణిత ఉపాధ్యాయుడు ఇస్లావత్ రాజు, ధనుసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్డీ పట్టా పొందిన వెంకంపాడు గ్రామవాసి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 21 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం వెంకంపాడు గ్రామపంచాయతీ చెందిన తప్పెట్ల మైసయ్య, ఇద్దమ్మ (లేటు)లకు పదిమంది సంతానం 10వ సంతానమైన చిన్న కుమారుడు తప్పెట్ల నరేందర్ చిన్నప్పటినుండి చదువుపై మక్కువతో తల్లిదండ్రులు అన్నల సహకారంతో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు సీతారాంపురం బంగ్లా ఉన్నత పాఠశాల 8 నుండి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ నరసింహులపేటలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ సూర్యాపేటలో డిగ్రీ పాల్వంచలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యా వ్యాసం మొత్తం ప్రభుత్వ హాస్టల్లోనే గడిచిపోయింది అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పరిశోధన సమయంలో పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. బర్రెల కాపరి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పట్టానరేందర్ కుటుంబం వ్యవసాయ కుటుంబం తల్లితండ్రుల కష్టాలను చూసి తను కూడా వాళ్లకు చేదోడు వాదోడుగా నిలిచేవాడు బాల్య దశలోనే తల్లిదండ్రులను కోల్పోవడం. వలన



విద్యాభ్యాసం సమయంలో తప్పేట్ల నరేందర్ అనేక కష్టాలను ఎదుర్కొన్నప్పుడు తన విద్యా ఖర్చులకోసం అతను హైదరాబాద్ లో హోటల్లో పనిచేసి తన చదువుల కోసం కొంత పైకాన్ని సమకూర్చుకునేవాడు. అలా తన విద్యా కోసం తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని మంగళవారం 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ ఓయూ విసి చేతుల మీదుగా వృక్షశాస్త్రం విభాగంలో పీహెచ్డీ పట్టాను పొందాడు. పిహెచ్డి పట్ట పొందిన సందర్భంగా పుట్టిన ఊరు వెంకంపాడులో బహుజన నాయకులు ,దళిత నాయకులు ,గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకోవడం జరిగింది.

# జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది టి.ఎస్ జే.యూ

**- జర్నలిస్ట్ లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.**

**- జిల్లా అధ్యక్షులు సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 21: జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ( ఎస్ యు జె ఐ) అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు అన్నారు. కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జే యూ పోరడుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించిన ఘనత మాదే అన్నారు. జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్య ఏ యూనియన్ చేయని విధంగా టిఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధానం కార్యదర్శి తోకల అనిల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు. అంతే కాకుండా టిఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్ లు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము. మా యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు..జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, సంయుక్త కార్యదర్శి కడపక రవి, బోళ్లపల్లి జగన్ గౌడ్, మారపల్లి చంద్రమౌళి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మారెడ్డి పల్లిలో ఉచిత వైద్య శిబిరం.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 21: భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి శ్రీదేవి ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు బీపీ, షుగర్,



థైరాయిడ్, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అంద చేశారు. ఈ శిబిరంలో సూపర్వైజర్ కృష్ణవేణి, విజయలక్ష్మి, ఏఎన్ఎం పార్వతి, ఆశా వర్కర్లు జెమున, విమల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో చైర్మన్ నుంచి స్పోర్ట్స్ లో డాక్టరేట్ పట్టాను పొందిన సునీల్ కుమార్ గౌడ్

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 21 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపల్లీ చక్రయ్య (సీనియర్ జర్నలిస్టు) కుమారుడు సునీల్ కుమార్ గౌడ్ వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ లోని టాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, భారత దేశ ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొపెసర్. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చిన్న గూడూరు గ్రామస్తులు, స్నేహితులు డాక్టర్. సునీల్ కుమార్ నీ అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 21వ



స్నాతకోత్సవంలో బంగారు పతకం అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 81వ స్నాతకోత్సవంలో వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో బంగారు పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు.

# రైతులకు సకాలంలో రుణాల అందించాలి

**- యూనియన్ బ్యాంక్ మేనేజర్ వైఖరి మార్చుకోవాలి.**
**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 21: రైతు రుణాల సమస్యలు గురించి సీపీఐ ఎంఎల్ఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ.. టేకుమట్ల యూనియన్ బ్యాంకు లో నిరుపేద రైతులకు క్రాప్ లోన్ రెన్యువల్ చేసుకుని కొత్త రుణాలను ఇవ్వాలి కానీ క్రాప్ లోన్ ఉన్న రైతులందరూ గత సంవత్సరం తీసుకున్న అప్పు వడ్డీ కలిపి కడితేనే మళ్లీ రుణాలు ఇస్తానంటూ అంటున్న మేనేజర్ వైఖరి మార్చుకొని, రైతులు పెట్టుబడి సీజన్ లో ఎంతో ఉపయోగపడే క్రాప్ లోన్ వడ్డీ కట్టించుకుని కొంత పెంచి రుణం ఇవ్వాలి కానీ అసలు వడ్డీ కడితేనే రుణం ఇస్తామనడం బాధాకరమైన విషయమని అన్నారు. రైతులు ప్రైవేటు వ్యక్తులు ఆచరించి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెడితే పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అనేక మంది రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు. నిరుపేద రైతులను ఆలోచించి వడ్డీ కట్టిన వారందరికీ క్రాప్ లోన్ రెన్యువల్ చేసి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కొత్త రుణాలు ఎకరానికి 50,000 చొప్పున ఇవ్వాలని రైతులను ప్రైవేటు అప్పుల బాధ నుండి కాపాడాలని అన్నారు. తక్షణమే వడ్డీ చెల్లించిన రైతులందరికీ రెన్యువల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని లేకపోతే రైతులతో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి ఆకునూరి జగన్ పాల్గొన్నారు.

# పందలపాక ఉన్నత పాఠశాలలో ఇంట్రమురల్ క్రీడలు ప్రారంభం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్ట్ 21 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025 -26 సంవత్సరానికి ప్రారంభ ఇంట్రా మోరల్ క్రీడ పోటీలు పాఠశాల వ్యాయమదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి పర్యవేక్షణలో ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీల ప్రారంభం ముఖ్యఅతిథిగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు పాల్గొని బాలుర కబడ్డీ క్రీడలు టాస్ వేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల ప్రారంభ సమయంలో విద్యార్థులను హౌస్ లు గా విభజించి గ్రూపుల మధ్య ఇంట్రా మోరల్ క్రీడలు కబడి వాలీబాల్ కోకో చెస్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈ క్రీడలు విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి మానసిక ఉల్లాసాన్ని కలగజేయడానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రీనివాసరెడ్డి తెలిపారు ఆగస్టు 29 క్రీడా దినోత్సవం రోజున ఇంట్రామోరల్స్ విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# అమ్మాయిల గురుకులాల్లో ఆకతాయిల అరాచకత్వం అరికట్టాలి





**- గురుకులాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి %-% ఎస్ఎఫ్ఐ**

ఆలేరు ఆగస్టు 21 (నిజం చెపుతాం)గురుకులాల్లో అమ్మాయిలపై జరుగుతున్న ఆకతాయిల అరాచకత్వాన్ని అరికట్టి వారికి రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.గురువారం ఆలేరు పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో,మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా లావుడియా రాజు మాట్లాడుతూ గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజనింగ్,దాడులు జరుగుతున్నా ప్రభుత్వం,పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.అమ్మాయిల భద్రత కోసం గురుకులాల్లో సీసీ కెమెరాలు,నైట్ వాచ్‌మెన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని,పహరీ గోడలు తక్కువగా ఉండటంతో బయట వ్యక్తులు లోపలికి రావడానికి అవకాశం ఉన్నందున ఇనుప మేకులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా 500 మందికి పైగా విద్యార్థులు ఉన్న గురుకులంలో కేవలం రెండు వాష్ రూములు మాత్రమే ఉండటం,పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్ములు పూర్తిగా అందకపోవడం విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలని తెలిపారు.గురుకులాల వద్ద పోలీసులు రోజుకు కనీసం రెండుసార్లు పర్యటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గురుకులాల్లో సమస్యలు పరిష్కరించకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి,విద్యార్థుల రక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,మండల కార్యదర్శి కాసుల నరేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా"ఆలయం" భవితకు మూలం

**- అనిల్ కుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి, ఆగస్టు 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 106 డివిజన్ లోని గోపి నగర్ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం పాఠశాల ఆవరణలో కావలసిన ప్రాథమిక మరమత్తులు,సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామేల్ కార్తీక్, కాటా నరసింహ గౌడ్, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ - డైమండ్స్.

శేరిలింగంపల్లి,ఆగస్టు 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ, వేడుక చేసుకునే అద్భుత రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్. బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మరియు ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ,వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను సగర్వంగా ఆవిష్కరించింది.ఏ రెండు రత్నాలు,ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన,మహిళల యొక్క వ్యక్తిత్వం,వారి అంతర్గత బలం మరియు స్వీయవ్యక్తీకరణకు ఒక ప్రశంసగా నిలుస్తుంది.వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును,వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను,18 మరియు 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు.ట్రెండీగా, బోల్డ్‌గా మరియు సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్,తేలికైన సిల్హౌట్‌లు ఈ సేకరణలో ఉన్నాయి. వివిధ పాత్రల్లో,విభిన్న సంప్రదాయాల్లో సులభంగా ఒదిగిపోతూ మరియు మారుతున్న కాలానికి అనుగుణంగా సులభంగా మారుతున్న ఆధునిక భారతీయ మహిళలకు ఇవి సరైన ఆభరణాలు.మహిళల బహుముఖ ప్రజ్ఞకు ప్రతి ఆభరణం ఒక ప్రతిబింబం, అంతేకాకుండా సొగసైన,శక్తివంతమైన మరియు నిస్సందేహంగా ప్రామాణికమైనది. అంతర్గతంగా దాగియున్న శక్తికి ఒక ప్రశంసగా,తనదైన ప్రత్యేక మార్గంలో ప్రకాశిస్తూ సంప్రదాయాన్ని గౌరవించే స్త్రీ యొక్క గొప్పతనానికి 'వ్యాన' నిదర్శనంగా నిలబడుతుంది.జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్‌లో సొగసైన 'వ్యాన' కలెక్షన్‌తో పాటు, అద్భుతమైన రత్నాలు,అన్‌కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శిస్తుంది. ఈ ఫెస్టివల్లో భాగంగా,వినియోగదారులు అన్ని రకాల రత్నాలు,అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం,మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్, యూఎస్ఏ, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాల్లో 400కి పైగా షోరూములు కలిగియున్న మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, ఆభరణాల వ్యాపార ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటిగా నిలుస్తుంది వైవిధ్యభరితమైన ఆభరణాల సేకరణలకు, రాజీలేని నాణ్యతకు మరియు కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి ప్రసిద్ధిగాంచిన మలబార్ బ్రాండ్, ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించుకుంది.26 దేశాల నుండి అంకితభావంతో కూడిన 25,000 మంది బహుభాషా నిపుణులతో కూడిన బృందం మద్దతుతో,ప్రపంచ ఆభరణాల రిటైల్ వ్యాపారంలో తన స్థానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతుంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.కస్టమర్ల సంతృప్తికి,అచంచలమైన నిబద్ధతకు ప్రసిద్ధిగాంచిన మలబార్,తమ కస్టమర్-ఫస్ట్ బెనిఫిట్ సూట్ - సిగ్నేచర్ మలబార్ ప్రామిసెస్‌ను ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటుంది.సవివరమైన వ్యయ విభజనలతో పారదర్శక ధరల పట్టిక,ప్రపంచ వ్యాప్తంగా అన్ని షోరూముల్లో జీవితకాలం ఆభరణాలకు ఉచిత నిర్వహణ మరియు పాత బంగారం,వజ్రాలకు 100% మార్పిడి విలువ అందిస్తుంది. ప్రతి మలబార్ ఉత్పత్తి చేసిన ప్రతి ఆభరణం 100% హయుఐడి ధృవీకరణతో ప్రామాణికతను,సంపూర్ణ పారదర్శకతను నిర్ధారిస్తుంది. కఠినమైన 28-పాయింట్ల నాణ్యత తనిఖీకి లోబడిన వజ్రాలు ధృవీకరణతో లభిస్తాయి.ప్రతి కొనుగోలుకు సంవత్సరం పాటు ఉచిత బీమా పథకం అందించడం ద్వారా రక్షణ కల్పించబడింది. బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్,నైతిక మార్గాల ద్వారా మాత్రమే సేకరణకు కట్టుబడి ఉంది,ధృవీకరించబడిన, అధీకృత మార్గాల ద్వారా సేకరించిన బంగారం మరియు వజ్రాలను మాత్రమే ఉపయోగిస్తుంది. అంతర్జాతీయ ధృవపత్రాలు మరియు కఠినమైన నాణ్యత నియంత్రణ ద్వారా బ్రాండ్ యొక్క సమగ్రత బలోపేతం చేయబడింది,ఇది అద్భుతమైన హస్తకళకు హామీ ఇస్తుంది.ఆభరణాల వ్యాపారానికి అతీతంగా,మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సమాజాభివృద్ధిపైహొప్రభావం చూపించడంలో లోతుగా దృష్టి సారించి విద్య, ఆరోగ్య సంరక్షణ,గృహనిర్మాణం,మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆకలి నిర్మూలన వంటి సి.ఎస్.ఆర్ కార్యక్రమాలకు తాము ఆర్జించిన లాభాలలో 5% కేటాయిస్తోంది.



# గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.

రాశేరిలింగంపల్లి,ఆగస్టు 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ నెల 24 వ తారీకు ఆదివారం రోజున మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సన్నాహకంగా ఈరోజు అనగా 21/08/2025 న గురువారం రోజున ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా ఆదివారం సమావేశం కోసం చర్చించి సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంజమ్మ, దారుగుపల్లి నరేష్, సతీష్ ముదిరాజ్, నాగపూరి అశోక్ యాదవ్, రమేష్ గౌడ్,పరమేష్, శామ్లెట్ శ్రీనివాస్,అలీం,నవాజ్, ఖాదర్ ఖాన్, మక్ బూల్,తాహెర్, బురాన్,బాలమణి, మాధవి, సుగుణ, అజీమ్, లాయక్ ఖాన్, జాకీర్, బాలరాజ్ గౌడ్, అజయ్ గౌడ్, వినోద్ కుమార్, మణి తేజ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# చదువు నేర్పుదాం పదండి...

**- కొనసాగుతున్న నవభారత్ సాక్షరత ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం**

తలమడుగు ఆగస్టు 21 (నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నవభారత్ సాక్షరత ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది మహిళ సంఘాల సభ్యులు అక్షరాస్యతలేని బడి మానేసిన యువతి యువకుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు చదువుకుందాం రండి చదువు నేర్పుదాం పదండి అంటూ విద్యావంతులు నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో నిరక్షరాశులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్ రావ్ ఏపీఎం శేఖర్ ట్రైనర్స్ శంకర్ బాపూరావ్ సీసీ లు బాపూరావ్ ఆనంద్ రెడ్డి రమేష్ ఆశమ్మ ఐకెపి వీవోఏ లు రాధిక సమత సుశీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేతన మీసేవ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

భద్రాచలం,ఆగస్ట్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం పట్టణానికి చెందిన హిందీ పండిట్ ఏ.వి.రావుకు చేతన మీసేవ నిర్వాహకుడు భూక్యా రంజిత్ నాయక్ బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు.పండిట్ ఏ.వి. రావు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న రంజిత్ నాయక్, అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, కాంగ్రెస్ నాయకుడు బొల్లినేని ధర్మారావుల చేతుల మీదుగా 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా క్లాసిక్ షరీఫ్, ధర్మారావు మాట్లాడుతూ.హిందీ పండిట్ ఏ.వి.రావు గతంలో పట్టణంలో ఉచితంగా హిందీ, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారని గుర్తు చేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, సిబ్బంది విజయ్, ప్రేమ్ పాల్గొన్నారు.



# గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యాటించిన ఎమ్మెల్యే



భద్రాచలం ఆగస్టు 21(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్ని రకాల సహాయ చర్యలకు ప్రభుత్వం సిద్ధంస్లూయిజ్లు కరకట్ట ప్రాంతాన్ని పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గురువారం భద్రాచలం కరకట్ట ప్రాంతాన్ని స్లూయిజులను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రభుత్వం యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టాలని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ప్రజలకు ఎటువంటి రోగాలు రాకుండా వైద్య సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం వరద ఉధృతి నిలకడగానే ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు ఎమ్మార్వో ఇరిగేషన్ ఈ ఈ డి ఈ లు గ్రామపంచాయతీ ఈవో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం

**- కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు**



బోనకల్ ఆగస్టు 21,నిజం చేపుతాం ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఉన్న గోడ గడియారాలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో, బుధవారం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల గోవిందరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామారావు , ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గోపి,పులుసు నరేంద్ర ,నాయకులు గుద్దూరి వీరభద్రం,బీసీ సెల్ శ్రీనివాస చారి ,పెద్దపోలు కోటయ్య ,ఎస్సీ సెల్ రమేష్ ,గౌతం ,కిరణ్ ,జయరాజు సైదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి..

**- ముదిగొండ సిఐ వడ్డేపల్లి మురళీ...**




పాలేరు, ఆగస్టు 21 ( నిజం చెపుతాం న్యూస్ )మండల కేంద్ర ముదిగొండతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఒక్కరూ (కమిటిలు) ముందస్తుగా స్థానిక పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని మండల సిఐ వడ్డేపల్లి మురళీ గురువారం ఒక ప్రకటనలలో స్పష్టం చేశారు. మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం, రొడ్డుకు అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయరాని, చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఏ ఒక్క పని చేయొద్దన్నారు. అంతే కాకుండా విద్యుత్ శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్ కు అనుమతి లేదని, ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్ శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సిఐ వడ్డేపల్లి మురళీ కోరారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**



పాలేరు, ఆగస్టు 21 ( నిజం చెపుతాం న్యూస్)ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగుపల్లి తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులకు అవగాహన కల్పించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మరియు గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల సర్వే, డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి పై సమీక్ష నిర్వహించి పురోగతి సాధించుటకు పలు సూచనలను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీవో వాల్మీకి కిషోర్, మరియు హౌసింగ్ ఏఈ సతీష్, గ్రామ కార్యదర్శి డి సురేష్, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజ్గర్, సీహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకి బీమా లేదు - రైతుకి ధీమా లేదు

**- అరుగాలం పండించిన రైతుకు అన్ని కష్టాలే**

**- భారీ వర్షాల వల్ల కోలుకోలేని స్థితి లో పంటలు రైతులు**

**- ఎకరాకు 25 వేల ఆర్థిక సహాయ అందించాలి**

**- పంటల బీమా ను అమలు చెయ్యాలి**



తలమడుగు ఆగస్టు 21( నిజం చెపుతాం ప్రతినిధి ): ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందేవరకు అన్నదాతలకు ఆందోళన తప్పట్లేదు అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి వృష్టి తో ప్రతి సంవత్సరం పోరాడుతునే ఉన్నారు. కన్న బిడ్డను పెంచిన్నట్లు తమ పంటలను పెంచుతున్న రైతులకు పంట పెరిగి ఇంటికి వచ్చే దాక వచ్చేవరకు భరోసా లేని పరిస్థితి ఉంది. తన శక్తికీ మించి పంటలకు ఖర్చు చేస్తున్న రైతుకు ఒక్కోసారి అప్పులే తన పంటకుప్పలుగా మారుతున్నాయి అయితే రైతుకు ఆపద కాలం ఆదుకునే పరిష్కారాల వైపు ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదు. ఒకవేళ రైతులు పండించే పంటలకు పంటల బీమాపతకం ఉంటే వారికీ ఒక రకమైన ధీమా ఉండేది.కానీ రైతుల భావన అదే పంటల బీమా ఉన్నట్లయితే ప్రస్తుత కాలంలో ప్రతి విషయానికి ఇన్సూరెన్స్ కల్పిస్తున్న ప్రభుత్వము దేశానికి అన్నం పెట్టె అన్నాదాతను రైతు పంటలకు పంటల బీమా ఇచ్చే దిశగా అడుగులు వెయ్యడం లేదు. అదే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పతకాన్ని ప్రతి సంవత్సరం జులై నెలలో 11 లేదా 15 తేది వరకు పంటల బీమా నమోదుచేసుకునే అవకాశాము ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గత ప్రభుత్వం 2020 నుండి ఫసల్ బీమా యోజన పతకాన్ని అమలు చేయలేదు. నాటి నుండి నేటి వరకు రాష్ట్రములోనీ ప్రభుత్వాలు ఈ పంటల బీమా పతకాన్ని అమలు చెయ్యడం లేదు. ఈ బిమా అనేది రైతు పంటనష్ట నివారణకు దోహదపడుతుంది భారీ వర్షాలకు అలాగే క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతో పంటకు నష్టం వాటిల్లితే రైతులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా బీమా వర్తించేలా ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది మండలం లో 1673 ఎకరాలలో భారీ వర్షం వల్ల పంట నష్టం జరిగింది తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయిన పంటలకు ఈ ఫసల్ బీమా పతకం ఆపద కాలంలో అన్నదాతకు ఆదరించే అవకాశం ఉండేది. రైతుకి అకాల వర్షాలు వరదలు తుఫాన్లు కారణంగా పంట దెబ్బతిన్నా బీమా వర్తిస్తుంది ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పంటలకు పంటలకు బీమా అమలు చేస్తామని నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం అందిస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. పార్టీ మ్యానిఫెస్టో లోనూ పొందుపరిచారు అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సీజన్లు పూర్తయి నాలుగో సీజన్ వస్తున్నా పంటలబీమా అమలుకు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు రాష్ట్రంలో పంటలబీమా అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు కరువు కాటకాలతో పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నారు. గత వారం భారీ వర్షాలు కురవడంతో మండలంలో కొన్ని వేల ఎకరాల్లో పంటనష్టం జరిగింది ఇప్పటికే పంటల మీద పెట్టిన ఖర్చులు ఇప్పుడు రైతుల మెడ మీదకువచ్చి చేరుకున్నాయి.ఒకవైపు ప్రభుత్వం నుండి సహాయం అందక మరోవైపు పంటల బీమా లేకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతంగం కొట్టుమిట్టడుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా వర్తింప చేయాలని పలువురు రైతులు వాపోతున్నారు.

**తలారి తిరుపతి రైతు కజ్జర్ల గ్రామం..**



నాలుగు ఎకరాలలో పత్తి పంట పూర్తిగా మునిగింది పంట మంచి ఎపుగా పెరిగింది ఇంట్లో ఉన్న డబ్బులతో పాటు బయటకు నుండి అప్పు తెచ్చి మరి పంటకు పెట్టిన కానీ చేతికి వస్తుంది అనుకున్న పంట ఇప్పుడు వర్షం వరద వల్ల కష్టం మొత్తం నీళ్ల పాలు అయ్యింది ఎప్పుడు ఏం చెయ్యాలో తెలియని అయోమయం లో ఉన్నాం తెచ్చిన అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు దాదాపు గా ఒక ఎకరాకు 25 వేల రూపాయలు పంట పెట్టుబడి గా పెట్టడం జరిగింది ప్రభుత్వం రైతుల పక్షాన అలోచించి తగిన రీతిలో పంట నష్ట పరిహారం అందించాలి

**సంగెపు బొర్రన్న. రైతు స్వరాజ్ వేదిక జిల్లా అధ్యక్షులు**



మన ఆదిలాబాద్ జిల్లాలో అతి భారీ వర్షాలకు నష్టపోయింది దాదాపుగా 30 వేల ఎకరాల వరకు నష్టపోయింది ఇందులో నది పరివాహక ప్రాంతములో కోతకు గురైంది మరియు ఇసుక నల్లమేటలు వేసింది. రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక మైన పంటల బీమా పతకాన్ని అమలు చేయవలసిన అవసరం ఉంది ఇసుక మేటలు వేస్తె మరియు కోతకు గురైతే ఒక ఎకరాకి 50 వేల రూపాయల పరిహారం ఇవ్వాలి. రైతులు పండించిన పంట నష్టపోతే ఒక ఎకరాకి 25 వేల రూపాయల పంటనష్ట పరిహారం చెల్లించాలి అదే విదంగా వచ్చే సీజన్ నుండి అయినా రైతులకు బీమా వర్తింప చెయ్యాలి

# బిఆర్ఎస్ భద్రాచలం మండల విస్తృతస్థాయి సమావేశం

**- జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

భద్రాచలం ఆగస్టు 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్, పర్యటన భద్రాచలంలో సెప్టెంబర్ మొదటి వారంలో ఉంటుందని కేటీఆర్, పర్యటన సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక హరిత హొటల్ నందు భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ఏ ఎన్నిక జరిగిన గులాబీ జెండా ఎగరాలని.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని అన్నారు. తెలంగాణలో ప్రతి పల్లెల్లో మళ్లీ కెసిఆర్, ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి గులాబీ జెండా రాష్ట్రంలో అధికారం చేయబడుతుందని ఆశించారు, కేటీఆర్, పర్యటన సందర్భంగా భద్రాచలం గులాబీ మయం అవ్వాలని అన్నారు, సమిష్టి నిర్ణయాలతో ఐక్యంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లి భద్రాచలం మండలంలో అన్ని వార్డులలో కమిటీలు వేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, సీనియర్ నాయకులు తాండ్ర వెంకట రామారావు, నియోజవర్గ నాయకులు మాజీ




వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, మండల పార్టీ కో,కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, కోలా రాజు, మండల పార్టీ అనుబంధ రంగాల అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు విద్యార్థి యువజన ఆటోయూనియన్ రంగాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అత్యవసర నిధులు కేటాయించాలి

**- పేర్ల నాగయ్య సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి**




నాగారం ఆగస్టు 21. నిజం చెపుతాం గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ అక్తర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది పదిహేను రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్నందున వరద తాకిడికి గ్రామీణ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని, మురుగు కాలువలు పేరుకుపోయి వీధుల వెంట నీటి గుంటలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. చెత్త చెదారం, బురద,ఈగలు,దోమలకు నిలయాలు గా మారి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. త్రాగునీటి వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతిని పోయిందని తెలియజేసినారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుచుటకు గ్రామపంచాయతీ ల వద్ద తగినన్ని నిధులు లేనందువలన పారిశుద్ధ్య వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని ఆయన అన్నారు. అందుకని ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం నిధులు కేటాయించని పక్షంలో భవిష్యత్తులో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, డివిజన్ నాయకులు మామిడి సుధాకర్, రాయల రాజ్ కుమార్, శిరీష,వెంకన్న,రాము తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రభుత్వ పాఠశాల వనమోత్స కార్యక్రమం




నేరేడుచర్ల, ఆగస్టు 21 / నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వనమోత్స కార్యక్రమం నిర్వహించారు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన స్థానిక ఎస్సై రవీందర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బట్టు మధు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎస్సై బండి మోహన్ బాబు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ ఆగస్టు 21 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ కీ నూతనంగా ఎస్ హెచ్ ఓ (ఎస్సైగా) నియామకమై బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ యాదవ్ ని పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే,శాలువాతో ఇచ్చి బాధ్యతలు స్వీకరించినందుకు ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అజీజ్ పాషా అట్లూరి హరిబాబుజక్కుల మల్లయ్య గల్లా వెంకటేశ్వర్లు,సమ్మెట సుబ్బరాజు,చెన్నం శ్రీనివాస్ కోల మట్టయ్య,ముషం సత్యనారాయణ,పి. రామ్మూర్తిబొడ్డు గోవిందరావు,చింత్రియాల నాగయ్య,మీసాల శరత్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాలు




హుజూర్ నగర్ ఆగస్టు 21 నిజం చెపుతాం న్యూస్ ఎస్ టి యు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ అన్నారు. హుజుర్నగర్ మండలంలో ఎస్ టి యు నాయకులు అత్తి వెంకటేశ్వర్లు, మా భాష, ఆర్ శ్రీనివాసరావులతో కలిసి ఆయన ఎస్టియు సభ్యత్వం నమోదు క్యాంపెన్ ప్రారంభించారు.ఎస్ టి యు నాయకులు వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ పెండింగ్ కరువుభత్యం బకాయిలు చెల్లించి వేతన సవరణ అమలు చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టదలతో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలూరు అంజయ్య, చేపూరి నరసింహారావు, ఎంబి విజయకుమార్, జక్కుల జయరాం, కళింగ రెడ్డి, పెండెం రాంబాబు, రామిశెట్టి వీరనారాయణ, కర్నె వెంకటేశ్వరరావు, అలవాల మురళి, ముక్కా సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన



నేరేడుచర్ల, ఆగస్టు 21(నిజం చెపుతాం న్యూస్): మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం 81 వ రోజు ప్రోగ్రాం గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డులోని అంజలి స్కూల్ ఏరియా నందు తడి చెత్త, పొడి చెత్త మీద అవగాహన ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవలెసినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, అంజలి స్కూల్ యందు పిల్లలకు తడి చెత్త, పొడి చెత్త, ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు విధానం గురించి అవగాహన కల్పించి డెంగ్యూ %డ% మలేరియా రాకుండా తీసుకోవలసిన చర్యల గురించి వివరించటం జరిగినది. 15వ వార్డులోని అంజలి స్కూల్ ఏరియా నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 09వ %డ% 2వ వార్డులలోని పాత నేరేడుచర్ల రోడ్ విద్యానగర్ నందు మొక్కలు నాటడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఓ జి.శ్రీనివాస రావు , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, అంజలి పాఠశాల ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయ బృందం మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే...







గండిపేట్, ఆగస్టు 21 (నిజం చెపుతాం): కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇన్ఫోస్కో ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ హెడ్ శ్రీమతి ప్రత్యూష శర్మ అన్నారు. వట్టినాగులపల్లి లోని శ్రీదేవి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నూతనంగా బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థినిల కోసం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ కె. రాధాకిషన్ రావు సమక్షంలో జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యూష శర్మ మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రతి రంగంలో ను ప్రతిభను చూపాలని, శ్రద్ధగా చదవి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు పేర్కొన్నారు. ప్రజలతో కనెక్ట్ అవ్వాలని, రోల్ మోడల్‌లను నిర్మించాలని సూచించారు. సలహాదారులు డాక్టర్ టి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విమర్శనాత్మక ఆలోచన, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, ఇంటర్న్‌షిప్‌లను హైలైట్ చేశారు. అనుభవపూర్వక అభ్యాసం, నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద మాట్లాడుతూ విద్యార్థినిలు తమ మొదటి సంవత్సరం నుండే విద్యా నిబంధనలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు 75% హాజరును కొనసాగించాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలని, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె. తులసీరాంతో పాటు శిక్షణ అధిపతి ఎం. హర్షవర్ధన్ లు కూడా ప్రసంగాలు చేశారు. వారు విద్యావిషయక అంశాలు, పరీక్షలు, శిక్షణతో పాటు నియామకాలపై విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు. డిపార్ట్‌మెంట్ వారీగా ఇండక్షన్ సెషన్లు వచ్చే వారంలో జరుగుతాయి అని పేర్కొన్నారు. డీన్లు, ఫ్యాకల్టీ, సిబ్బందితో సహా విద్యావేత్తలు విద్యార్థులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఏజెన్సీ, పాగుల్లపల్లి సొసైటీలో వ్యవసాయ శాఖ తనిఖీలు



కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 21(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఓటాయిలోని మహాలక్ష్మి ఏజెన్సీ, పాగుల్లపల్లి సొసైటీలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు యూరియా కొరత గురించి ఆందోళన చెందవద్దని, సరిపడా యూరియా స్టాక్‌ను సమకూర్చి అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలి

**- సిపిఎం సర్వే బృందం డిమాండ్.**



వంగూరు ఆగస్టు 21 (నిజం చెపుతాం) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని సర్వా రెడ్డిపల్లి తండాలో స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయగా అనేక సమస్యలు మాదృష్టి తీసుకొచ్చారు తండా ప్రజలు.ముఖ్యంగా యేండ్ల తరబడి సి. సి రోడ్లు,డ్రైనేజీ కాలువలు లేకపోవడం వలన వర్షం నీళ్లన్నీ మెయిన్ రొడ్డుగుండావెళుతూ ఇండ్లల్లలోకి వస్తున్నాయని తాంధావాసులు తెలిపారు.వీధి లైట్లు కూడా లేవు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇవ్వలేదని అన్నారు ,ముగ్గురు పిల్లలు ఉనాకుటుంబానికి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న రాలేదని సిపిఎం బృందానికి చెప్పారు. 60 ఏండ్లు పైబడిన వారికి ఫెన్షన్ నెటికిరావవడంలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పతి , వరి పంటలు 100 ఎకరాలకు పైగా పూర్తిగా దెబ్బతిన్నవి.వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి పంటలు పూర్తిగా నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇరువై వేయుల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని,జయరాం తాండా వెనుక నుండి వేసిన మట్టిరోడ్ వర్షానికి కొట్టుకకపోయింది .సర్వారెడ్డి పల్లి తండాలో ఉన్నా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి బాలస్వామి,గిరిజన సంఘం జిల్లా నాయకులు లఖ్పతి,సభావత జీవన్ మాజీ ఎంపీటీసీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండా వాసులు చందు, రాజు,రేఖ్యా, పత్య,ఛత్రు,నందా, హేమ్లా,పకేరా చిట్టి,రంగమ్మ,తార్యా,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి





**- సిపిఎం**

**- రోగుల పొట్టగొడుతున్న డైట్ కాంట్రాక్టర్ లైసెన్సు రద్దు చేయాలి**

ఆలేరు ఆగస్టు 21 (నిజం చెపుతాం)ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అనేక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,రోగుల భోజనంలో అవకతవకలకు పాల్పడుతున్న డైట్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని లైసెన్స్‌ను రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.గురువారం సిపిఎం పోరుబాటలో భాగంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సమస్యలపై సర్వే నిర్వహించి అనంతరం ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు.సర్వే సందర్భంగా రోగులు తమ సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.భోజన మెనూ ప్రకారం అందించవలసిన కోడిగుడ్లు,అరటి పండ్లు,పాలు ఇతర పదార్థాలు ఇవ్వకపోవడమే కాకుండా నాసిరకం వంటకాలు వడ్డిస్తున్నారని రోగులు వాపోయారు.సర్వే జరుగుతున్న సమయంలో భోజనం కోసం తీసుకొచ్చిన అర డజను అరటిపండ్లు,అర డజను గుడ్లు ఆసుపత్రిలో ఉన్న 30%-%35 మంది రోగులకు సరిపోరని సిపిఎం బృందం నిలదీయగా,కాంట్రాక్టర్ ఆదేశాల మేరకు తీసుకొచ్చానని,కేవలం ఆపరేషన్ రోగులకు మాత్రమే ఇస్తామని బాధ్యత గల వ్యక్తి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు తెలిపారు.ఇక ఆసుపత్రిలో పేషెంట్ బెడ్ల వద్ద అనేక ఫ్యాన్లు పనిచేయకపోవడం,ఎలక్ట్రీషియన్ లేకపోవడం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని రోగులు తెలిపారు.సీజనల్ వ్యాధులతో ఆసుపత్రి ఇప్పటికే రద్దీగా ఉండగా,తగిన సానిటేషన్ నిర్వహించకపోవడం వలన సమస్యలు మరింత పెరిగాయని పేర్కొన్నారు.జాతీయ రహదారి పక్కన ఉన్న ఈ ఆసుపత్రిలో తరచూ యాక్సిడెంట్ కేసులు వస్తున్నప్పటికీ అత్యవసర చికిత్సలకు సరైన సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమని సిపిఎం నాయకులు చెప్పారు.ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో ట్రామా సెంటర్,పూర్తిస్థాయి ఐసీయూ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు గుండె సంబంధిత అత్యవసర చికిత్సల కోసం అవసరమైన వసతులు కల్పించాలని,అలాగే ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.గత ఎన్నికల ముందు ఆలేరు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ప్రకారం ఆసుపత్రిని 100 పడకల స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న సమస్యలపై మెమోరాండం సిద్ధం చేసి,సూపరింటెండెంట్ సెలవులో ఉండటంతో ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు.సమస్యలను జిల్లా కలెక్టర్,డీసీహెచ్ఎస్ దృష్టికి తీసుకెళ్తామని సిపిఎం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్,అలాగే నాయకులు మోరిగాడి రమేష్,తాళ్లపల్లి గణేష్,బొప్పిడి యాదగిరి,ఘనగాని మల్లేష్,చెన్న రాజేష్,ఎండి .ఖలీల్,యాసారపు ప్రసాద్,బర్ల సిద్ధులు,మొరిగాడి లక్ష్మణ్,ఎండి.మతిన్,ఎండి అఖిల్,ఎండి.యూసుఫ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**- శివర్ల పర్వతాలు యాదవ్**

**- తీదేడు గ్రామ యాదవ్ సంఘం అధ్యక్షులు**



చింతపల్లి ఆగస్టు 21నిజం చెపుతాం.ప్రతి ఒక్కరు పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని తీదేడు గ్రామ శ్రీ మల్లిఖార్జున యాదవ సంఘం అధ్యక్షులు శివర్ల పర్వతాలు యాదవ్ అన్నారు.గురువారం చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో మల్లిఖార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.తీదేడు గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉ ఉండేలా చూడాలని ఆయన వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ కుటుంబ సభ్యులు,శివర్ల రాములు యాదవ్,మర్ల మల్లయ్య యాదవ్, కొత్తగొల్ల మల్లయ్య యాదవ్,దాసరి వెంకటయ్య యాదవ్,మర్ల రాములు,బట్టు వెంకటయ్య,సిమర్ల కృష్ణ యాదవ్,శివర్ల శంకర్ యాదవ్,ఇడమోని శ్రీను యాదవ్,ఉడుత శంకర్ యాదవ్,ఇడమోని నాగేష్,దాసరి మల్లేష్,జక్కుల శ్రీను యాదవ్,శివర్ల రమేష్ యాదవ్,దాసరి సాయి యాదవ్,దాసరి ముత్తయ్య,నున్నగొపుల శంకర్ యాదవ్,మర్ల అంజనేయులు,మర్ల శంకర్,కొత్తగొల్ల ప్రవీణ్,నున్నగొపుల శివ, జక్కుల కొండల్ ,జక్కుల గిరి,మర్ల రవి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలు లేని సమాజం కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి




కాకినాడ, ఆగస్టు 21 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న వృద్ధుల ఆశ్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యుల చే వృద్ధుల కు దంత వైద్య పరీక్షలు నిర్వహించి , అవసరమైన వారికి పళ్ళ సెట్ లు చేసిస్తామని తెలిపారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అద్దాల సత్యనారాయణ మాట్లాడుతూ" మన కుటుంబాలకు మరియు సమాజాలకు పెద్దలు చేసిన గొప్ప సహకారాన్ని గుర్తు చేసుకోవాలని, మన పెద్దల జ్ఞానం, స్థితిస్థాపకత మరియు జీవిత అనుభవాలను అభినందించడానికి ఇది ఒక మంచి రోజు అని అన్నారు.2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్, "సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం"అని,సీనియర్ సిటిజన్లు మన సాంస్కృతిక వారసత్వం, కుటుంబ విలువలు మరియు చారిత్రక జ్ఞాపకాలను ప్రతిబింబిస్తారని,వారు ఆరోగ్యంగా ఉండటానికి,ప్రతి రోజూ ఆహారంలో ప్రొటీన్, ఫైబర్, హైడ్రేషన్ మరియు అవసరమైన విటమిన్లు అధికంగా ఉండే పౌష్టికాహార భోజనానికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం అని, సమతుల్యత మరియు శక్తిని కాపాడుకోవడానికి రోజువారీ కదలిక, నడక, సున్నితమైన యోగా మరియు తేలికపాటి శిక్షణ చేయడం, పజిల్స్, పఠనం, కళ లేదా సంభాషణల ద్వారా మానసిక శ్రేయస్సును పెంపొందించుకోవడం చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అన్నారు.మనమందరం మన పెద్దలు మనల్ని చిన్నతనంలో ఎంత ప్రేమ గా చూసుకున్నారో అదే విధంగా వారినిప్రేమగా చూసుకుంటే, వృద్ధాశ్రమాలు లేని సమాజానికి తోడ్పడగలమని అన్నారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా నాగేంద్ర , నిమ్మకాయల వెంకటేశ్వర రావు, వృద్ధులు ,పాల్గొన్నారు.

# అక్కల్‌చెడ్‌లో రేషన్ కార్డుల పంపిణీ

**- కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 21(నిజం న్యూస్)క్కల్‌చెడ్ గ్రామంలో నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అనేక కుటుంబాలు కార్డుల కోసం ఎదురుచూశాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త కార్డులు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అక్కల్‌చెడ్ గ్రామానికి మొత్తం 60 రేషన్ కార్డులు మంజూరు కాగా, అందులో 5 కొత్త కార్డులు, 55 కార్డుల్లో కుటుంబ సభ్యులను యాడ్ చేసి ఇచ్చినట్లు తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్, గ్రామ కాంగ్రెస్ నేతలు లావుడ్యా వెంకన్న, బాణోత్ వీరన్న నాయక్, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో బి టెక్ ఓరియంటేషన్ డే




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 21(నిజం న్యూస్) స్థానిక జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ లో నూతనంగా బి.టెక్ లో చేరిన విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఇంజినీరింగ్ విద్య అనేది భవిష్యత్తు నిర్మాణానికి ముడిసరుకు. కేవలం గ్రేడ్‌లకు మాత్రమే కాకుండా నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు.కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అకడమిక్ నియమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, సదుపాయాలు, భద్రతా చర్యలు, సహాయక కార్యక్రమాలు మొదలైన విషయాలపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు ఒక ప్రేరణాత్మక వేదికగా నిలిచిందని యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ టీవీఆర్ ఎన్ రెడ్డి, ట్రెజరర్ శ్రీ శంకర్ రెడ్డి, ఒస్ట్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ డాక్టర్ హమీద్ పాషా, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ ని సన్మానించిన ఉపాధ్యాయులు



జడ్చర్ల ఆగస్టు 22, (నిజం చెపుతాం)మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ డాక్టర్ శారదా భాయ్ ని ఘనంగా సన్మంచిన జడ్చర్ల ప్రైవేట్ పిఈటిస్ అసోసియేషన్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టా పొందిన మేడమ్ ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శారదా భాయ్ మాట్లాడుతూ నాకు గత ఏడాది అంత ప్రైవేట్ పాఠశాలల నుంచి అందరు చాలా సహకరించారు. మీ అందరి సహకారం ఈ విధంగానే ఉండాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.అదేవిధంగా నేడు హాజరైన వారికి మరియు ప్రైవేటు యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో జడ్చర్ల వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులుఎస్.డి.విజయప్రసాద్, ఉపాధ్యక్షులు అనిత, డి.రాజేష్ కార్యదర్శి గడ్డం సందీప్ సహాయ కార్యదర్శి బాలరాజు, కల్పలత, కోశాధికారి యం.బన్నీ రాజ్ సహాయకోశాధికారులు: టి.స్వామి, వాసవి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్: డి.క్రాంతి ,పెద్ద రాజు, సాయిరాం,రాముసలహాదారులు: బాలు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల పునరుత్పత్తి తగ్గించే ఆయిల్ బాల్స్ ప్రోగ్రాం లో పాల్గొన్న మాజీ ఛైర్పర్సన్







జడ్చర్ల ఆగస్టు 22 (నిజం చెపుతాం) మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , వారి 08 వ వార్డు ప్రశాంత్ నగర్ లో ఉన్న ప్రైవేట్ పాఠశాల ప్రేరణ స్కూల్‌లి లో దోమలలి పునరుత్పత్తి తగ్గించడం గురుంచి పాఠశాల ప్రిన్సిపాల్ గోపీనాథ్ , ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, పాఠశాల ప్రిన్సిపాల్ , విద్యార్థిని విద్యార్థులతో ప్రయోగాత్మకంగా దోమల పునరుత్పత్తి పెరగకుండా ఆయిల్ బాల్స్ ను ఉపయోగించి, ఎక్కువ రోజుల నుండి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో, డ్రైనేజీలల్లో, వేయడం వల్ల దోమలు పునరుత్పత్తి జరగకుండా ఉండడం వల్ల ప్రజలకు దోమల బారి నుంచి వచ్చే ఎన్నో అనారోగ్యా సమస్యలకు గురికాకుండా ఉండేందుకు మంచి సమాచారాన్ని తెలియజేస్తూ వారి ఇండ్లల్లో తల్లిదండ్రులకు తెలిసేలా చెప్పాలని విద్యార్థిని, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్‌లి శ్యాంసుందర్ యాదవ్ , లింగం యాదవ్ , ప్రహ్లాద్ , పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి






రామగుండం ఆగస్టు 21,( నిజం న్యూస్) 24/7 ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి:పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,పోలీసులు ప్రజల భద్రత,రక్షణ, బాధితులకు న్యాయం చేయడానికి 24/7 ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటూ,పోలీస్ అధికారులు పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలనీ పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ధర్మారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు.ఈ తనిఖీల్లో భాగంగా..సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు,వారు పై ఉన్న కేసుల వివరాలు,ప్రస్తుత పరిస్థితులు,వారి కదలికల గురించి, అనుమానితులు,కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయంలో..వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ,గ్రామ పంచాయతీ,రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ధర్మారం పోలీస్ స్టేషన్ ముఖ్యమైనది.ఈ ప్రాంత అభివృద్ధి కూడా జరుగుతుంది.కావున ఈ ప్రాంతంలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయి ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకోవాలి అని ఎస్ఐ కి ఆదేశాలు సూచనలు చేయడం జరిగింది.గతంలో ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేవు అదేవిధంగా భవిష్యత్తులో కూడా కొనసాగించాలి. ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి.ఎవరి వైపు న్యాయం ఉంటుందో పోలీసు వారి వైపు ఉండాలి అన్నారు.ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి ప్రజలకు తెలియజేయు ఏమనగా ఏదైనా బాధ ఇబ్బంది ఉన్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ కి రావాలని 24/7 పోలీసులప్పుడు అందుబాటులో ఉంటుందని బాధితులకు న్యాయం చేయడానికి పోలీస్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ధర్మారం పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో.. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# తెలంగాణ బచావో మూవ్‌మెంట్ ఉద్యమ సంఘం ఆవిర్భావం



తొర్రూరు ఆగస్టు 21(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్రంలో మార్వాడిలు కొత్త షాపు పెడితే పగలగొడతామని తెలంగాణ బచావో మూమెంట్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు ఈరోజు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ తెలంగాణ బచావో మూమెంట్ లో మార్వాడి గో బ్యాక్ ఉద్యమ సంఘం ఆవిర్భావ సదస్సులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశ వ్యాపారులు ఎవరైనా సరే కొత్త షాపు పెడితే పగలకొడుతామని ఇకముందు ఉద్యమం మూడు రూపాలలో ఉంటుందని మొదటి దశలో కొత్త షాపులు పెట్టనివ్వం రెండవ దశలో కల్తీ వస్తువులను పట్టుకొని శిక్షిస్తాం మూడో దశలో ఉత్తర వ్యాపారస్తులు తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్ళిపోవాలి అనే నిదానదంతో తెలంగాణ బచావో మూమెంట్ పనిచేస్తుందని అన్నారు. తెలంగాణలో ఎలాంటి. సంబంధం లేని మార్వాడీలు ఇక్కడ మాదే అని చెలామణి అవుతున్నాడు. ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగిన మాకే ఈ ప్రాంతాన్ని కల్తీమయం నుండి కాపాడుకునే కర్తవ్యం బాధ్యత ఉందని అన్నారు. ఇప్పటినుంచి తెలంగాణలో మార్వాడీల ఆటలు సాగవని హెచ్చరించారు.ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాస సత్యనారాయణ మాట్లాడుతూ మార్వాడీలు ఐఎస్ఐ తీవ్రవాదుల కంటే ప్రమాదకరమని అన్నారు.మార్వాడీలకు మానవత్వం ఉండదని కేవలం డబ్బు పిచ్చి మాత్రమే ఉంటుందని మార్వాడీలో ఆర్యవైశ్యుల వ్యాపారాలపై దెబ్బ కొట్టి తెలంగాణ రాష్ట్రంలో ధో నెంబర్ దందా చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మార్వాడీలకు తెలంగాణ ఆర్యవైశ్యులకు కంచం మంచం పొత్తు లేదని అన్నారు. వారు ఈ తెలంగాణ రాష్ట్రంలోని సంప్రదాయమైన కల్చర్ను భంగం చేస్తున్నారని అన్నారు.గిరిజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాత్లావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మాయం చేస్తున్న మార్వాడీలు వెంటనే రాష్ట్రాన్ని కాలు చేసి గుజరాత్ రాజస్థాన్ వెళ్లిపోవాలని హెచ్చరిక చేశారు.జన జాగృతి పురం రాష్ట్ర అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మార్వాడీలు మాట్లాడుతున్నారని అది తెలంగాణ సమాజం సహించదని అన్నారుఈ కార్యక్రమంలో మాస్టర్ జి,విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ చారి, నరసింహచార్యులు,నాయిని బ్రహ్మ సంఘం నాయకులు నాగేష్, రియల్ ఎస్టేట్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, విశ్వంభరా చీఫ్ ఎడిటర్ దయాకర్, రాపోలు రాములు,ఓయూ జెఏసి డాక్టర్ ముత్యం గౌడ్, కేయూ జేఏసీడాక్టర్ బుల్లికొండ వీరేందర్, కేయూ జేఏసీ నాయకుడు మా%శీ%కాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లె కుమార్




తొర్రూరు ఆగస్టు 21(నిజం చెప్పుతాం) భారతీయ జనతాపార్టీ( బీజేపీ )సంస్థాగత నిర్మాణం లో భాగంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ ప్రకటించారు.పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ పార్టీ సంస్థాగతంగా జనగామ జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తరుణంలో ఈరోజు జిల్లా కార్యవర్గంలో తొర్రూరు పట్టణానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు పల్లె కుమార్ కు చోటు కల్పిస్తూ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.తొర్రూరు పట్టణానికి చెందిన పల్లె కుమార్ 2001నుండి ఏబీవీపి కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి,ఏబీవీపి తొర్రూరు పట్టణ ఉపాధ్యక్షులు గా,పట్టణ కార్యదర్శి గా, తొర్రూరు భాగ్ (డివిజన్ )కో కన్వీనర్ గా, కన్వీనర్ గా,ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా, ఏబీవీపి జిల్లా కన్వీనర్ గా భాద్యతలు చేపట్టి అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమం లో ముందుండి పోరాటం సాగించాడు. 2014నుండి బీజేపీ కార్యకర్తగా ప్రస్థానం ఆరంభించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా,2015నుండి2019వరకు బీజేపీ తొర్రూరు మండల అధ్యక్షులు గా,2019నుండి2025వరకు బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులుగా భాద్యతలు విజయవంతం నిర్వర్తించి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న క్రమంలో బీజేపీ అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించారు.ఈసందర్భంగా పల్లె కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడు గా భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు , జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి ,కేవీఎల్ఎన్ రెడ్డి , విద్యాసాగర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు ఆరుట్ల ధశమంత్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.బీజేపి పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కష్టపడి పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామాలలో పడక వేసిన శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి

**- సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న**



తొర్రూరు ఆగస్టు 21(నిజం చెప్పుతాం)రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. తొర్రూర్ కేంద్రంలో ఎంపీడీవోకు ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో ముఖ్యముగా మలేరియా, డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరని అన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు. మాది సంక్షేమం ప్రభుత్వం అంటున్న రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదనిఅన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదన్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందుకనే మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు.అనంతరం ఎంపీడీఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు, బంగారి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గా రంగు రాములు గౌడ్.



తొర్రూరు ఆగస్టు 21(నిజం చెప్పుతాం) భారతీయ జనతాపార్టీ (బీజేపీ) జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు గా మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రంగు రాములు ను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ తెలిపారు.బీజేపి సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఈరోజు జిల్లా కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ప్రకటించారు.ఈసందర్బంగా రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ పార్టీ పటిష్టత కోసం నిస్వార్థంగా చేస్తున్న సేవ సేవ ను గుర్తించి బీజేపీ అధిష్టానం తనకు జిల్లా ఉపాధ్యక్షుడు గా అవకాశం ఇచ్చారు అని, పార్టీ పటిష్టత కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం క్రృషి చేస్తానని తెలిపారు.తన నియామాకానికి క్రృషి చేసి భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు , జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ,ఆరుట్ల ధశమంత్ రెడ్డి ,కేవీఎల్ఎన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి ,శివరాజ్ యాదవ్ లకు క్రృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి...

**- సి పి ఎస్ రద్దు చేయాలి**
**- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్**




ఇల్లంతకుంట ఆగస్టు 21(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమానాద్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, ప్రతినెల 700 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం మూడు నెలలైనా కూడా కనీసం 300 కోట్లు కూడా కేటాయించకపోవడం శోచనీయం అన్నారు.ప్రతి నెల 700 కోట్లు మంజూరు చేస్తే పెండింగ్ బిల్లులు చెల్లించే అవకాశం కలుగుతుందని లేనియెడల వివిధ రకాల ఆరోగ్య సమస్యలక వివిధ అవసరాలకు ఉపాధ్యాయ ఉద్యోగులు జీపీఫ్ ఖాతా నుండి కొంత మొత్తాన్ని తీసుకుంటారు ఇలాంటివి వారి అవసరాలకు అందకుండా పోతున్నాయి అన్నారు.అంతే కాకుండా 317 జీవో వల్ల వారి యొక్క సొంత ప్రదేశాలు వదిలేసి దూర ప్రాంతాల్లోని జిల్లాలకు బదిలీపై వెళ్లిన వారిని వారి సొంత జిల్లాలకు వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు..ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఏర్పడగానే సిపిఎస్ ను రద్దు చేస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు ఆ అంశాన్ని పట్టించుకో వడం లేదని వెంటనే సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారుఈకార్యక్రమం లో జిల్లా ఎడ్ల కృష్ణ చైతన్య అధ్యక్షులు రామ లింగారెడ్డి,లౌడ్య శ్రీనివాస్,జిల్లా బాధ్యులు బాలగౌడ్ వెంకట హనుమాన్ గుంటి రవీందర్ కుమారస్వామి రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు

# పాకాల రోడ్డులో గుంతలు పూడ్చిన యువత శివాజీ చత్రపతి మహారాజ్ యూత్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 21 (నిజం న్యూస్) శివాజీ చత్రపతి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో పాకాల రోడ్డులో ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమం నిర్వహించారు. వర్షాల కారణంగా గుంతలమయం అయిన రహదారి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూత్ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో కందికొండ శ్రీనివాస్, ఆలకుంట వినయ్, విజయ్, రాపోలు విజయ్, సంపంగి గణేష్, కందికొండ ప్రశాంత్, వల్లెపు వంశీ, రాపోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్





**- దొంగతనం కేసులను ఛేదించిన వనపర్తి రూరల్ పోలీసులు**
**- 11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హెూండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 21 (నిజం చెపుతాం)నిందితుల వివరాలు ఏ1 మీనుగ రమేష్ తండ్రి కురుమయ్య, వయసు:32 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం:బుసిరెడ్డిపల్లి గ్రామం, పానగల్ మండలం, వనపర్తి జిల్లా, నేరస్తుని పట్టుకున్న విధానం నమ్మదగిన సమాచారం మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య సూచనల మేరకు నేడు తేదీ: 21-08-2025 నాడు ఉదయం 05:30 గంటల సమయములో వనపర్తి రూరల్ 2వ ఎస్సై, మరియు సిబ్బంది వనపర్తి పట్టణ పరిధిలో గల మర్రికుంట బస్ స్టాప్ దగ్గర రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు తన మోటార్ సైకిల్ పై వనపర్తికి వస్తుండగా, తన బైక్ డాక్యుమెంట్ అడుగుతూ మోటార్ సైకల్ ను తనిఖీ చేయగా, మోటార్ సైకిల్ ట్యాంక్ కవరులో నగదు, స్క్రూ డ్రైవర్ మరియు హక్సా బ్లేడు కనిపించగా, అతనిని అడుగగా సరైన వివరణ ఇవ్వనందున, అతనిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా, తన నేరములను ఒప్పుకొనగ, అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.నేరస్తుని నుండి11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హెూండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.నేరస్తునిపై వివిధ పోలీస్టేషన్లో నమోదు వనపర్తి రూరల్,బిజినేపల్లి, కొత్తకోట పోలీ స్టేషన్లో వివిధ దొంగతనం నేరాలలో కేసులు నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు.ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య,వనపర్తి రూరల్ ఎస్సైలు, జలంధర్ రెడ్డి, మరియు వేణుగోపాల్ మరియు పోలీసు కానిస్టేబుళ్లు రఫి,అంజనేయులు, నవీన్ గౌడ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేసి అభినందించారు అదేవిధంగా దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. పదేపదే పోలీసు హెచ్చరికలను పెడ చెవిన పెడుతూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎరువుల షాపులు తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి





అడవిదేవులపల్లి:ఆగస్టు 21(నిజం న్యూస్) అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మండల ప్రత్యేక అధికారి టి వెంకటేశం ఎరువుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల కేంద్రంలోని ఎన్ డి సి ఎం ఎస్ లిమిటెడ్ నందు యూరియా అందుబాటులో ఉందని రైతులకు తెలియజేశారు అంతేగాక యూరియాను ఎమ్మార్పీ రేట్లకి అమ్మాలని డీలర్లను ఆదేశించారు ఎరువుల నిల్వలో ఎలాంటి తేడా లేకుండా ఎప్పటికప్పుడు రికార్డుల్లో రాసుకోవాలని తెలిపారు తదనంతరం మరియు బిల్ బుక్కులు ఎరువుల దుకాణాల్లో పరిశీలించారు ఎరువుల దుకాణాలతనిఖీలలో మండల వ్యవసాయ అధికారి జి సరిత తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు








**- శ్రీకృష్ణాష్టకం ఆలపించిన విద్యార్థులు**
**- ఆకట్టుకున్న శ్రీకృష్ణ గోపిక వేషధారణలు**
**- అలరించిన గోపికమ్మల నృత్యాలు**

చందుర్తి ఆగస్టు 21(నిజం న్యూస్):చందుర్తి మండలం జోగపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థిని విద్యార్థులు అందరు గోపిక శ్రీకృష్ణ వేషధారణలో వచ్చారు.. పలువురు విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణ జన్మాష్టమి ఎందుకు జరుపుకోవాలి, ప్రత్యేకత ఏమిటి అనే దాని గురించి పిల్లలు చాలా చక్కగా ఇంగ్లీషులో ఉపన్యసించారు.. మొదటగా గోపికమ్మలు శ్రీకృష్ణాష్టకం పటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గోపికా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం గోపికలు ఉట్టిని లాగుతుండగా శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న చిన్ని కృష్ణులు ఉట్టిని కొట్టారు.. కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ.... పిల్లలకు చిన్నప్పటినుండి ఆధ్యాత్మికత భక్తి భావాన్ని నేర్పించాలని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య ఘటనా స్థలాన్ని పరిశీలిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**- ఆధారాల కోసం క్లూస్ టీం అన్వేషణ**
**- నేరస్తులను వెంటనే పట్టుకుంటాం జిల్లా ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 21 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం కేంద్రంలో హత్య జరిగిన జరిగిన సంఘటన స్థలాన్ని గురువారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ స్వయంగా వెళ్లి పరిశీలించి హత్య జరిగిన ఘటనపై ఆరా తీశారు. సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అన్ని కోణాలలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అదే విధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.... దర్యాప్తు మరింత వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంటి సమీపంలోని సీసీ కెమెరాలను, చుట్టుపక్కల పరిస్థితులను ఆయన సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధారాల ఆధారంగా కేసును త్వరితగతిన చేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పానుగల్ ఎస్సై శ్రీనివాసులు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ని పరామర్శించిన ప్రనిల్ చందర్

జడ్చర్ల ఆగస్టు 21, (నిజం చెపుతాం) రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంటయ్యని వారి మాతృమూర్తిని వారి తండ్రి చనిపోయినందున నేడు రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ముదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య లతో కలిసి పరామర్శించడం జరిగింది.



# వృద్ధులను గౌరవించాలి...

**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 21 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి జిల్లా కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా "తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007" ప్రకారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కు తమ పిల్లలనుండి నెలకు సరిపడు డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చు అని తెలియజేశారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు. ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా వృద్ధుల హక్కులకు సంబంధించిన లఘు చిత్రాలను వృద్ధులతో కలిసి వీక్షించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నరసింహా గౌడ్ పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా కారుల సెలెక్షన్స్

**- ఆటలలో పాల్గొనే విద్యార్థులు అందరూ బోనాఫైడ్ సర్టిఫికేట్ తీసుకొని రావాలి**

**- మండల విద్యాధికారి కేతిరెడ్డీ రఘు రామ్ రెడ్డి**



మోటకొండూరు: ఆగస్టు 21(నిజం చెపుతాం)మోటకొండూరు మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) సమావేశం మండల విద్యాధికారి కేతిరెడ్డీ రఘు రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 69వ మండల స్థాయి పాఠశాలల క్రీడలు ఈ నెల 29,30వ తేదీలలో నిర్వహించాలని నిర్ణయించినారు. 29న అండర్14 బాల బాలికలకు,30న అండర్ 17 బాల బాలికలకు మండల స్థాయిలో క్రీడా కారుల సెలెక్షన్స్ జరుగును. ఆటలలో పాల్గొనే విద్యార్థులు అందరూ బోనాఫైడ్ సర్టిఫికేట్ తీసుకొని రావాలి. అండర్ 14లో పాల్గొనే విద్యార్థులు 01/01/2012 తర్వాత జన్మించి ఉండాలి. అండర్ 17 పోటీలలో పాల్గొనే విద్యార్థులు 01/01/2009 తరువాత జన్మించి ఉండాలి. అండర్ 14 కబడ్డీలో పాల్గొనే బాలురు 51కె.జి.ఎస్,అండర్ 14 బాలికలు 48కిలోల లోపు బరువు కలిగి ఉండాలి. అండర్ 17కబడ్డీలో పాల్గొనే బాల బాలికలు 55కిలోల లోపు బరువు కలిగి ఉండాలి.ఇట్టి క్రీడలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోటకొండూరులో జరుగుతాయని,ఇతర వివరాలకు నాతి మల్లేశం స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు (9908948386)ని సంప్రదించాలని మండల విద్యాధికారి తెలియజేసినారు. ఈ సమావేశంలో సీనియర్ ఉపాధ్యాయులు కలకోట రాజ గోపాల్,బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు మాదాసు గోపాల్,నాతి మల్లేశం,కంబాళ్లపల్లి నాగ రాజు,రజిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందిచటం విఫలం

**- సిపిఐ జిల్లా మంద అనిల్ కుమార్ డిమాండ్**




ఇల్లంతకుంట ఆగస్టు 21(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలం కేంద్రం లో రైతులకు యూరియా బస్తాలు దొరకగా నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు, యూరియా బస్తాల కోట తగ్గించి రైతుల ను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. పండించిన పంటలను కొనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నెలల తరబడి నిరీక్షించేలా చేస్తున్నారనిరైతన్నల బాధలు అర్థం కావటం లేదని మండిపడ్డారు. రైతే రాజు అని చెప్పే నీతులు ఆచరణలో పెట్టడంలో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. ప్రభుత్వాల తీరు మార్చుకోవాలి. రైతున్నలకు మభ్య పెట్టి గదనెక్కి గాడి తప్పుతున్నాయన్నారు. తగిన సమయానికి పంట,పొలాలకు ఎరువులు యూరియా వెయ్యకపోగా రైతులు తీవ్ర నష్టాలతో పంట దిగుబడికి దూరం అవుతూ,భూమి లేని నిరుపేద రైతులకు కౌలు మీద పడే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైన వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నాణ్యమైనవిత్తనాలు,ఎరువులు,యూరియా అందించి అందుకోవాలి డిమాండ్ చేశారు.ఇప్పటికైన రైతుల బాధలు తీర్చుకుంటే ఉద్యమలు ఉద్రిక్తం అవ్వక తప్పదు అని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్...



గండిపేట్, ఆగస్టు 21 (నిజం చెపుతాం): గోషామహల్ నియోజకవర్గం అభివృద్ధే తమ లక్ష్యమని ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే టి రాజా సింగ్ అన్నారు. గురువారం చాదర్ ఘాట్ విక్టోరియా ప్లేగ్రౌండ్ లో 1.6 కోట్ల రూపాయల వ్యయంతో బాస్కెట్ బాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పారిజాతమ్మ ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు

**- కాంగ్రెస్ యువ నాయకుడు ఆర్ఎంపి డాక్టర్ విజయ్..**



మాడ్గుల ఆగస్టు 22 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డి సతీమణి సూదిని పారిజాతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ఆమె త్వరగా కోలుకోవాలని మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు,ఆర్ఎంపి డాక్టర్ విజయ్ పెద్ద మాడ్గుల స్వయంభు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 101 కొబ్బరికాయలను సమర్పించి ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకొన్నారు.

# బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, ఆగస్టు 21 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- సహచర ఉద్యమకారులతో కలిసి సన్మానం. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, తదితరులు. మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కు శేరిలింగంపల్లి యువ నేత, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సహచర తెలంగాణ విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, విద్యార్థి సంఘం నేతలతో పాటు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి విష్ చేశారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. కెసిఆర్ బాటలో ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై అలుపెరగని పోరాటం చేస్తున్నారు అని గెల్లు శ్రీనివాస్ ను రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్.. నాయకులు కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

గరిడేపల్లి ఆగస్టు 21 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జియావుద్దీన్ గురువారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో మృతిచెందాడు. అతని మృతిపట్ల పాఠశాల సిబ్బంది సంతాపాన్ని తెలియజేశారు..



# సేఫ్ ది చిల్డ్రన్ బాల రక్షక్ ఫోరం - సంకల్ప్ ఫౌండేషన్




సోమాజిగూడ, ఆగస్టు 21(నిజం చెప్తాం): సేవ్ ది చిల్డ్రన్ బాల రక్షక్ ఫోరం – సంకల్ప్ ఫౌండేషన్ అద్వర్యంలో చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు వంటి ఘటనలపై సామాజిక స్పృహ పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎటువంటి పరిస్థితుల్లో తమ హక్కులకు భంగం కలిగితే, బాల రక్షక్ ఫోరం వెంటనే స్పందించి, న్యాయం జరిగేలా పోరాడుతుందని సంకల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రోజీ తెలియజేశారు. పిల్లలు పాఠశాలల్లో, హాస్టళ్లలో లేదా తల్లిదండ్రులవద్ద కూడా ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే, వారు ఈ ఫోరాన్ని సంప్రదించవచ్చు. వారి హక్కులకు ఎలాంటి ఆటంకం కలిగినా, వెంటనే స్పందించేందుకు ఈ ఫోరం అందుబాటులో ఉంది అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కుకట్ పల్లి బాలికకు నివాళి అర్పించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో శ్యామల అడ్వైసర్, వెంకట రమణ జనరల్ సెక్రెటరీ, భాగ్య , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**- ధ్యక్షులుగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి.**



నేరేడుచర్ల, ఆగష్టు 21/నిజం చెపుతాం న్యూస్:తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేరేడుచర్ల పాలకీడు మండలాల ఉమ్మడి యూనియన్ ఎన్నికలు గురువారం నిర్వహించడం జరిగింది నేరేడుచర్ల పాలకీడు ఉమ్మడి మండలంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులుగా చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యదర్శిగా పోతుగంటి సత్యనారాయణ, కోశాధికారిగా బండి బుద్ధారెడ్డి, అసోసియేట్ గౌరవాధ్యక్షులుగా వీరభద్రరావు, జీ.వి. రమణారావు, ఉపాధ్యక్షులుగా ఉప్పల లక్ష్మారెడ్డి, పల్లె థెరీసా మహిళా ఉపాధ్యక్షురాలు గా, ప్రచార కార్యదర్శిగా జిలకర రామస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోత్కూరు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా మేడిపాల లక్ష్మీకాంతమ్మ,జిల్లా కౌన్సిల్ నెంబర్ గా రూపావత్ మంగయ్య నాయక్ జిన్నారెడ్డి వీరారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికైనరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారులుగా పి జగన్ మోహన్ రావు కే విద్యాసాగర్ రావు. రిటైర్డ్ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.వం

# వేపల సింగారం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు

హుజూర్నగర్ మండలం ఆగస్టు 20 నిజం చెపూతాం న్యూస్ (రూరల్)



హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు హరిజనవాడలో గల ముత్యాలమ్మ అంకమ్మ తల్లి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది భక్తులు ప్రజలు భక్తి భావంతో కలిగి డీజే భారీ ఊరేగింపు ఆటపాటలతో ముత్యాలమ్మ తల్లి గ్రామంలో అందరిని అమ్మవారు దీవెనలతో దీవించి ప్రజలు పిల్లాపాపలు పాడిపంటలు పశువులు అందర్నీ సల్లంగాచూడు తల్లి అని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు ఈ కార్యక్రమం హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మాజీ ఎంపీటీసీ మూడెం గోపిరెడ్డి పి ఎ సిఎస్ డైరెక్టర్ నందిగం పెద్ద వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ మాజీ నెంబర్ చడపంగు సైదమ్మ వెంకటేశ్వర్లు సీతారాములు చిన్నవెంకటేశ్వర్లు చంద్రయ్య ఉదయ భాస్కర్ శ్రీను మహేష్ శంకర్ జ్యోజి మీసాల శ్రీను నిమ్మాది రవి బండారి వెంకటి ఎల్లమ్మ మరియుప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు తీసుకొని కార్యక్రమంలో విజయవంతం చేశారు

# ఊరు ఊగుతుంది భయముతో బ్రతుకుతున్న ప్రజలు

**- మిడ్ వేస్ట్ గ్రైనేట్ క్వారీ మాకొద్దు బాబోయ్-**

**- మిడ్ వేస్ట్ గ్రానైట్ క్వారీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు-**

**- క్వారీ విస్తరణకు అనుమతులను ఇవ్వద్దని కలెక్టర్ కు వేడుకోలు-**

**- ప్రజా అభిప్రాయ సేకరణలో అసలు ప్రజలు ఎక్కడున్నారు-**

**- ఫ్యాక్టరీ పక్క ఉన్న గ్రామాలలో ఉన్న గృహాలు పగుళ్లు-**

**- అనుకూలమైన వ్యక్తులతో తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ-**

**- నేరుగా కలెక్టరే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ గ్రామస్తుల డిమాండ్...**



కోదాడ, ఆగస్టు 21 ( నిజం చెపుతాం )కోట్లకు అధిపతులు.. అయినా వారి ధనదాహం తీరడం లేదు. ప్రకృతి సృష్టించిన సహజ సౌందర్యాలను, భూగర్భ సంపదను విధ్వంసం చేస్తూ.. పర్యావరణాన్ని దెబ్బతీస్తూ.. అక్కడి నివసించే ప్రజల ప్రాణాలకు, ఆలుసంగా చేసుకుని బతుకుతున్న వన్య ప్రాణులకు ముప్పు తలపెడుతూ భవిష్యత్లో మహా ప్రళయానికి కారకులవుతున్నారు . ఇప్పటికే సహజ వనరులను దోచేసి ఇనుప పెట్టెలను నింపుకునే పనిలో పడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామ పరిధిలోని మిడి వేస్ట్ గ్రానైట్ నిర్వహకులు.ప్రాణాలతో చెలగాటం:క్వారీ ఏర్పాటు చేసి కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. క్వారీ పేలుళ్ల ధాటికి వారి ప్రాణాలతోపాటు ఆస్తులు పోయే ప్రమాదముంది.క్వారీలలో రాళ్లను పేల్చడం వల్ల కలిగే శబ్దాలు చుట్టుపక్కల ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రాత్రివేళల్లో నిద్రకు ఆటంకం కలిగిస్తున్నాయి. క్వారీలలో జరిగే కార్యకలాపాల వల్ల వెలువడే ధూళి చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించి, ప్రజల ఆరోగ్యంపై, పంటలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.భూమి కంపించడం వల్ల ఇళ్లు దెబ్బతింటునాయి, బీటలు వారుతాయి. అనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్వారీలలో ఉపయోగించే రసాయనాలు నీటిలో కలిసి, నీటిని కలుషితం చేస్తాయి, తద్వారా తాగునీటికి ఇబ్బంది ఏర్పడుతుంది అని వాపోతున్నారుహైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుకుని క్వారీ ఉండడంతో..క్వారీలకు సంబంధించిన వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది అన్నారు..ధూళి, కాలుష్యం కారణంగా ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ సంబంధిత వ్యాధులుతో బాధపడుతున్నారుక్వారీలలో నీటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల, భూగర్భ జలాలు అడుగంటిపోతాయి అని పేర్కొన్నారు.గ్రానైట్ వేస్టేజీతో గత ఏడాది కోతకు గురైన జాతీయ రహదారిక్వారీలో వేస్టేజ్ రాళ్లను డంపు చేయడం వలన క్వారీ వెనక వైపున పెద్ద గుట్టగా ఏర్పడి. పాలేరు వాగు నుండి వచ్చే వరద నీరు వెడల్పుగా ప్రవహించేందుకు వీలు లేకుండా ఏర్పడింది.గత ఏడాది సెప్టెంబర్ లో కురిసిన భారీ వర్షాలకు కురిసిన వర్షపు నీరు ప్రవహించేందుకు వీలు లేకపోవడంతో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతం వద్ద జాతీయ రహదారి కోతకు గురి అయింది. అంతేకాకుండా వందల ఎకరాలలో పంట నష్టం వాటిల్లింది. గతంలో రైతులు పలువురు జర్నలిస్టులు క్వారీ నిర్వాహకులను ఇలా ఎలా డప్పు చేస్తారని ప్రశ్నిస్తే మా పరిధిలోనే మా భూములనే చేసుకున్నామని.సమాధానమిచ్చారు. ఈ ఏడాది ఆ డంపింగ్ అంతకంతకు పెరిగిందే కానీ అక్కడ నుంచి డంపింగ్లు తొలగించలేదు. ప్రస్తుతం తిరిగి మరల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మళ్లీ తీవ్ర వరదలు వస్తే జాతీయ రహదారి మళ్లీ కోతకు గురవుతుందని, పంటలు నష్టపోతామని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రజాభిప్రాయ సేకరణ పై పెదవి విరుస్తున్న గ్రామస్తులుకొన్ని ఏండ్లుగా ప్రకృతిని విధ్వంసం చేస్తూ కోట్లు గడిస్తున్న మిడ్ వేస్ట్ గ్రానైట్ వారు తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు విస్తరణ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం క్వారీలో ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నడిచింది. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చుట్టుపక్కల గ్రామాలలోని నల్లబండగూడెం మంగలి తండా గ్రామస్తులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా కేవలం వారికి అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే సమాచారం ఇచ్చి క్వారికి అనుకూలంగా విస్తరణ కోసం చెప్పించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అధికారుల ముందు కొంతమంది గ్రామస్తులు, సిపిఎం బిజెపి పార్టీ వాళ్లు లేవనెత్తిన ప్రశ్నలను కప్పిపుచ్చుకునేందుకు కొంతమందికి గ్రానైట్ నిర్వాహకులు ముడుపులు చెల్లించినట్లుగా సమాచారంబాంబ్ బ్లాస్ట్ తో బావిలో నీళు ఇంకిపోతున్నాయి: కనక లింగయ్య

**మంగలి తండా రైతు...**

మిడ్ వేస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్ట్ లు బాగా జరుగుతున్నాయి. దీంతో వ్యవసాయ బావులన్నీ బూడుతున్నాయి. బావిలో నీళ్ళని ఇంకిపోతున్నాయి. పంట పొలాలకు భారీ నష్టం జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాస్ట్ కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి దూరములో పడ్డది. ఇది రెండోసారి కావడంతో పొలంలో పనిచేయడానికి కూలీలు సైతం రావడంలేదని రైతు బాధను వ్యక్తం చేశాడు .

# మంత్రి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న తిరుమలాయపాలెం మండలం

## టిఆర్ఎస్(డి) పార్టీలో వట్టి సాగర్ రెడ్డి చేరిక



భద్రాచలం ఆగస్టు 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హైదరాబాద్ లకిడికపూల్ లోని గ్రాండ్ సీతారా హెూటల్లో టిఆర్ఎస్( డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ సమక్షంలో వట్టి సాగర్ రెడ్డి పార్టీలో చేరడం జరిగింది.యువకుడు, విద్యావంతుడుకష్టపడే మనస్తత్వం ఉన్న వట్టి సాగర్ రెడ్డి పార్టీలో చేరడం చాలా సంతోషదాయకమని, ఆనందదాయకమని రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.పినపాక నియోజకవర్గం లోని ఈ బయ్యారం కు చెందిన వట్టి సాగర్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు. పినపాక నియోజకవర్గం లో టిఆర్ఎస్ (డి) పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నరాల సత్యనారాయణ తెలియజేశారు వట్టి సాగర్ రెడ్డిని పినపాక నియోజకవర్గం ఇన్చార్జిగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగింది.

## ప్రజలు అప్రమత్తంగా.. ఉండాలి...




**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.. ఎస్పీ రోహిత్ రాజ్**



చర్ల ఆగస్టు20(నిజం చెపుతాం) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన రోనితో గత వారం రోజులుగా కురిచిన వానలకు ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదలకు గోదావరి ఉగ్రరూపం దాల్చింది దీంతో భద్రాచలం వద్ద నీటిమట్టం 51.50 అడుగులకు చేరుకుంది. అప్రమత్తమైన జిల్లా అధికారులు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటి చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు దీంతో మండల అధికారులు. తాసిల్దార్ ఎం శ్రీనివాస్. సిఐ. రాజు వర్మ. అప్రమత్తమై లోతట్టు ప్రాంత గ్రామాలైన దండుపేట వీరాపురం మేడివాయ కాలనీ గ్రామాల ను సందర్శించి వరదల దృశ్య ప్రజలను అప్రమత్తం చేశారు. దండుపేట కొత్తపల్లి ప్రధాన రహదారి లింగాపురం నుండి రాళ్ళగూడెం మీదుగా చర్లకొచ్చే రహదారి మునిగిపోయింది. తేగడ. మేడివాయ ఎర్రగడ్డ వద్ద లోతట్టు పంట పొలాలు 20 ఎకరాలు మునిగిపోయాయి.. తూరుబాక వద్ద వంతెన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో వరదకు రోడ్డు మునిగిపోయి. భద్రాచలం చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి భద్రాచలం వెళ్లే ప్రయాణికులు దుమ్ముగూడెం మండలం ములకపాడు అడ్డరోడ్డు నుండి భద్రాచలం టాటా మ్యాజిక్ ఆటోలను పై ప్రయాణికులు భద్రాచలం వెళ్లాల్సి వస్తోంది. వెంకటాపురం చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి . యాకన్న గూడెం వద్ద రాళ్లవాగు వంతెన నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో గోదావరి వరద రోడ్డు పైకి చేరుకుంది దీంతో వెంకటాపురం చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం సాయంత్రం భద్రాచలం వద్ద నీటిమట్టం 51.90. మూడవ ప్రమాద హెచ్చరిక కు దగ్గరగా ప్రవాహం ప్రవహిస్తోంది. గోదావరి వరద ఉధృత కొంత తగ్గినట్లు సమాచారం..

**- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం**




తిరుమలాయపాలెం, ఆగస్టు 21 నిజం చెపుతాం న్యూస్,,పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారుమంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. సుబ్లేడు గ్రామంలోలి 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారుఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు. అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఈ ఈ పి విన్సెంట్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ ప్రభాకర్ ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ఎం ఈ ఓ శ్రీనివాసరావు ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.బి.ఎన్ జ్యోతి విజయ కుమారి ఈ ప్రభాకర్ రెడ్డి తులసి పి డి ఎస్ సుజాత సి ఆర్ పి పప్పుల స్పందన ఉపాధ్యాయులు సిబ్బంది రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ లు ఉప్పునూతల నాగేశ్వరరావు జడల నగేష్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ మిరియాల విక్రం రెడ్డి పోట్ల కిరణ్ లంజపల్లి శ్రీనివాస్ మెట్టు అనిల్ దూదిమెట్ల వెంకట్ జాల కిరణ్ తాటికొండ కిరణ్ సిరి గద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య రావూరి యాకూబ్ రావు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండించిన అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మణుగూరు ఆగస్టు 21 నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు లో భారీ ర్యాలీ.పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసిల్దార్ కార్యాలయం నుండి పూల మార్కెట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచశాంతి వర్ధిల్లాలని, పాలస్తీనా ప్రజలను రక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్ యూదులను ఊచకోత కోసి వేలాది మందిని చంపితే యూదులు తమ రక్షణ కోసం ఉండడానికి ఏ దేశం సహకరించకపోతే తల దాచుకోవడానికి యూదులకు పాలస్తీనాలో చోటిచ్చిన పాపానికి పాలస్తీనాలో ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పాలస్తీనాలో మెజారిటీ భూభాగాన్ని ఆక్రమించుకొని, కొద్దిపాటి భూభాగానికి పాలస్తీనాను పరిమితం చేయడమే కాకుండా పూర్తిగా పాలస్తీనా దేశాన్ని లేకుండా చేయాలనే దుర్బుద్ధితో స్కూల్ ల మీద, హాస్పిటల్ ల మీద బాంబులు వేస్తూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా మారణ హెూమం సృష్టిస్తుందన్నారు. వారికి ఆహారం, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు ఇజ్రాయిల్ గురి చేస్తూ, పాలస్తీనా జాతి హననానికి పాల్పడుతుందన్నారు. ఇది దుర్మార్గమన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతి కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) నాయకులు ముద్దా. బిక్షం, ఆర్. మధుసూదన్ రెడ్డి, మల్లెల. రామయ్య, టిడిపి నాయకులు వట్టం. నారాయణ, వై. పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి. చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏ. చంద్రం, ఎం. నాగేశ్వరావు, ఎస్ డి. నాజర్ పాషా, సిపిఎం నాయకులు నెల్లూరు. నాగేశ్వరరావు, సత్తరపల్లి. సాంబశివరావు, నైనారపు. నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు గడ్డం. వెంకటేశ్వర్లు, రాయల. బిక్షం, సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కూచిపూడి. బాబు,గుండ్ల. వెంకటేశ్వర్లు(జీవి), ఎండి. రహీమ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు యూసఫ్, జావీద్, హబీబ్, ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు ఎండి. ఇస్మాయిల్, ఎండి. సిరాజ్ పాషా, ఎండి ముస్తఫా, బీసీ సంఘం నాయకులు బుర్ర. సోమేశ్వర్ గౌడ్, పెనుగొండ. సాంబశివరావు, బింగి. రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము.హుస్సేన్, కొండయ్య పి. కళ్యాణ్ బాబు, మాల మహానాడు నాయకులు వి. నరేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. బోస్, ఎస్ కే. బాబా, పి. సింహాచలం డిగ్రీ,జూనియర్ ప్రభుత్వ,ప్రైవేటు కాలేజీల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ టు కార్యాలయంలో వినాయక మంటప నిర్వహకుల అధికారుల సమావేశం

**- డిప్యూటీ కమిషనర్, పోలీస్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఆగస్టు 22 (నిజం చెపుతాం) ఉప్పల్ సర్కిల్ టు కార్యాలయంలో అధికారులు మంటవ నిర్వాహకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నిర్వాహకులు భాగ్యరాజ్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అధికారులు డిప్యూటీ కమిషనర్ ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు మంటప నిర్వహకులు డ్రైనేజీ విషయంపై రోడ్ల గుంతలు చెట్లు విద్యుత్ శనిటేషన్ సమస్యలపై చర్చించగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ విగ్రహాలను ఏర్పాటు చేసే లోపల సమస్యల నుండి తీరుస్తామని ప్రధాన రహదారి విగ్రహ నిమజ్జనం రోజు వరకు సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు మాట్లాడారు సంబంధిత అధికారులు స్పందించకపోతే నాకు ఫోన్ చేసినట్లయితే నేను దగ్గరుండి పనులు చేపిస్తానని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు, గణేష్మండపం నిర్వాహకులు పోలీసు నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు పరిమితికి మించి డీజే సౌండ్ పెట్టుకోవద్దని ఎలాంటి గొడవలకు తావు లేకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు సూచించిన ప్రదేశాలలో నిమజ్జనం చేయాలని తెలిపారు గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గణేష్ మండపాల దగ్గర చెట్ల కొమ్మలు తీయమని త్రాగునీరు నీటి సరఫరా విగ్రహాలు వచ్చే దారిలో గుంతలు పూడ్చమని కోరారు సమితి ప్రతినిధులు ఫిర్యాదులను అనుసరించి అధికారులు తగిన చర్యలు చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జి రాజు ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే భాస్కర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సౌషల్యారాన్ని విద్యుత్ శాఖ ఏడి రవీందర్ రంజిత్ హెచ్ఎండబ్ల్యూఎస్ గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఉప్పల్ ప్రబోధ సేవా సమితి ఎందుకు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 22 (నిజం చెపుతాం) హైదరాబాద్ శాఖ ఉప్పల్ ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణుడు ని ఊరేగింపు కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ నెల 16 నుంచి శ్రీ కృష్ణుని ప్రతిమని ఏర్పాటు చేసి నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేశామని నిర్వాహకులు శ్రావణ్ సరితా గిరిమాజి శ్రీనివాస్ శ్రీలత స్వరూప ఇందుశ్రీ రవీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు గిరి కుమార్ శశిధర్ ,ముకుందా మధు విజయ్ పాల్ రెడ్డి కాలనీవాసులు శ్రీకృష్ణుని భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కాప్రా చెరువు నీ పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే జోనల్ కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 22 (నిజం చెపుతాం) కాప్రా చెరువు నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం పరిశీలించారు.అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ కాప్రా చెరువు నీ అభివృద్ధి చేస్తా అని హామీ ఇచ్చారు.అనంతరం తన స్వంత నిధులతో ఎమ్మెల్యే తూము నిర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వయ్యారి భామ నిర్మూలన పై అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 22 (నిజం చెపుతాం) సమ్యసాత్మక కలుపు మొక్క గా పార్థీనియం హైస్టరో ఫోరుస్ అంత్యంత ఏపుగా పెరిగి పంట మొక్కలు నిర్వీర్యయం"ఇన్వాసివ్ వీడ్" పార్థీనియం నివారణ లో విద్యార్థుల పాత్ర కీలకం

జీవ వైవిధ్యానికి ముప్పు కలిగించే కలుపు మొక్క పార్థీనియం (వయ్యారి భామ) నిర్మూలన పై అవగహన పెంచుకొని గ్రామాల లో ప్రజలకు తెలియ చెప్పాలి అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా " విజయ్ కుమార్ కోరారు. స్థానిక డిగ్రీ కళాశాల లో వృక్ష శాస్త్ర విభాగం మరియు ఏకో క్లబ్ సంయుక్త అద్వర్యం లో పార్థీనియం అవగాహనా వారోత్సవం ఆగష్టు 16-22 భాగం గా గురువారం నిర్వహించారు. పార్థీనియం (వయ్యారి భామ) నిర్మూలన మనుషులకు మరియు జంతువులు కలిగే దుష్ప్రయోజనాల గురుంచి తెలిపారు. ఒక పార్థీనియం మొక్క సుమారు 25 వేల సుమారు 50 వేల విత్తనాలు ఉత్పత్తి చేసి త్వరగా వ్యాప్తి చెందుతుంది అని ఇది మనుషులలో లో చర్మ వ్యాధులు ,ఆస్తమా , బ్రోన్కిటిస్ , మరియు పశువుల లో అధిక లాలాజల ఉత్పత్తి కారణమై పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. ఈ మొక్కను సామూహికంగా నివారించాలన్నారు. కళాశాల ఆవరణం లోని వయ్యారిభామ మొక్కలను పీకి ఎకో క్లబ్ వాలంటీర్లు మరియు వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులు తగుల బెట్టారు. ఈ కార్యక్రమం లో ఎకో క్లబ్ కన్వీనర్ శ్రీమతి గీత, వృక్షశాస్త్ర విభాగం అధిపతి డా. ఆర్. చంద్ర సాగర్, వైస్ ప్రిన్సిపాల్ డా.రవి ప్రసాద్

# నిరక్షరాశులను అక్షరాసులుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ కార్యక్రమంలో కళాకారులకు అవకాశం కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు మరియు తెలంగాణ జానపద సకల కళల కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు,21 (నిజాం న్యూస్)గురువారం నాడు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిపిఆర్ఓకి అందజేశారు. ఈ సందర్భంగా సైదులు,ఉప్పలయ్య లు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సెప్టెంబర్ 8వ తేదీ నాడు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా వందరోజుల అక్షర ఉద్యమంలో భాగంగా వృత్తి కళాకారులకు కలలను ప్రదర్శించే విధంగా అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో అనేకమైన ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉన్నది. వయోజన విద్య వ్యాప్తికై గతంలో ప్రచార ప్రదర్శనలు చేసి నాము ప్రచార కార్యక్రమంలో భాగంగా గతం లో మద్యపానం పర్యావరణం నిరక్షరాస్యత నిర్మూలన, పారిశుద్యం,గంజాయి, ధూమపానం,వరకట్నం లాంటి సాంఘిక అంశాలపై కళారూపాలు,నాటక రూపం లో పాటలు,పల్లె సుద్దులు, వీధి నాటకాలు,బుర్రకథలు, ఒగ్గు కథలు,నృత్య రూపకం ఏకపాత్ర అభినయం లాంటి కళారూపాలను ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కళాకారులు మహబూబాబాద్ జిల్లాలో ఒక ముఖ్యమైన పాత్ర నిర్వహించారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టే సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షర ఉద్యమంలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ ప్రోగ్రామ్స్ లో కళాకారులనీ ఆహ్వానించే కార్యక్రమం ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. కళాకారులు కొమరం భాగ్యలక్ష్మి,గడ్డం షెంకన్న,పులి శ్రావణి,వెంకన్న, సురేందర్,అచ్చ నాగేష్,నూనె శ్రీనివాస్,ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు అలవాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వారాహి సేల్స్ అండ్ వి బి జే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 22 (నిజం చెపుతాం)వారాహి సేల్స్ అండ్ వి బి జే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 108 మంది గర్భిణీ స్త్రీలకు మల్లాపూర్ అంబేద్కర్ భవన్లో శ్రీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మీర్పేట్ ఎస్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ లు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో వీబీజే ఫౌండేషన్ రాజు, సత్యవతి ప్రసన్న ,మణిదీప్ ,స్పందన అల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి మేడం, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు,

# సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**- ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 22 (నిజం చెపుతాం)పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి మట్టి వినాయకుని సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ జ్యూట్ బ్యాగులో వినాయక విగ్రహాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్, గడ్డం పాపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు న్యాయం చేయలేని పదవి నాకొద్దు

**- టీడీపీ కో- ఆర్డినేటర్ పదవికి "పిల్లి" రాజీనామా.**
**- సత్తిబాబు, బాబీ, నానాజీలపై విసుర్లు**



కాకినాడ, ఆగస్టు 21 (నిజం ప్రతినిధి)కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలోహాపార్టీ విఫలమైందని జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పథకాలలో తెలుగుదేశం పార్టీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నాననే మనస్థాపనతో టీడీపీ ఇచ్చిన కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. కాకినాడ రూరల్ వలసపాకలలోని తన నివాసంలో గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి మాట్లాడుతూ కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని, ఎన్నికల ప్రచారంలో తిరిగేటప్పుడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ గాను తెలుగుదేశం పార్టీకి 50 శాతం, జనసేనకు 50 శాతం అనే సిద్ధాంతంతో తెలుగుదేశం కార్యకర్తలు అందరూ జనసేన జెండా మోసి అభ్యర్థిని గెలిపించుకున్నామన్నారు. కానీ గడిచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే బాధతో రూరల్ కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ అబ్జర్వర్గా నియమించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని కోకో ఆర్డినేటర్గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ) రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో విభేదాలు తీసుకొచ్చి తనను రాజకీయంగా ఎదగడానికి లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించవలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీ జెండా తనపై కప్పి స్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ నియోజవర్గంలో పార్టీలో ఉన్నా కార్యకర్తలకు న్యాయం చేయలేకపోతున్నాన్న బాధ తనను వేధిస్తుందని వెల్లడించారు. అనేకమార్లు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి పెద్దల వద్దకు తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం రాను రాను కార్యకర్తల వద్ద తాను చులకన అయ్యే పరిస్థితి కనపడుతుందని అందువల్లనే తాను తన పదవికి రాజీనామా చేసి కేవలం కార్యకర్తగా కొనసాగుతానని పిల్లి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదేశించిన కార్యక్రమాలను అయినా తన శక్తివంచన లేకుండా చేస్తానని పిల్లి తెలిపారు. పిల్లి సేవలు అధిష్టానానికి తెలుసు, మాజీ ఎమ్మెల్యే వర్మకూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న మనస్పర్ధలు సహజంగా వస్తాయని వాటిని కుటుంబం పరంగా తాము చక్కదించుకుంటామని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ తెలిపారు. పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వర్మ చేరుకున్నారు. సుదీర్ఘ సమయం పిల్లితో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న మనస్పర్ధలు పార్టీ శ్రేణులు వద్ద వస్తున్నాయని వీటన్నిటిని అధిష్టానం పరిష్కరిస్తుందని వర్మ తెలిపారు. అదేవిధంగా పిల్లి ఇప్పటివరకు పార్టీకి చేసిన సేవలు ఎన లేనివని ఎట్టి పరిస్థితుల్లోనూ సత్తిబాబును వదులుకునే పరిస్థితి పార్టీకి లేదని చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మత్రి పి నారాయణ సూచన మేరకు తాను పిల్లి దంపతులతో సుదీర్ఘంగా మాట్లాడానని ఒక వారం రోజుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు వీరితో చర్చిస్తారన్నారు. ఇది కేవలం కుటుంబంలో వచ్చిన చిన్న మనస్పర్ధగా మాత్రమే చూడాలని వర్మ అన్నారు.

# కార్యకర్తలకు న్యాయం చేయలేని పదవి నాకొద్దు..

**- టీడీపీ కో- ఆర్డినేటర్ పదవికి "పిల్లి" రాజీనామా.**
**- సత్తిబాబు, బాబీ, నానాజీలపై విసుర్లు**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ((రామరాజు) ఆగస్టు 21:-కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలోహాపార్టీ విఫలమైందని జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పథకాలలో తెలుగుదేశం పార్టీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని దానివల్ల కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నాననే మనస్థాపనతో టీడీపీ ఇచ్చిన కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. కాకినాడ రూరల్ వలసపాకలలోని తన నివాసంలో గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి మాట్లాడుతూ కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని, ఎన్నికల ప్రచారంలో తిరిగేటప్పుడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ గాను తెలుగుదేశం పార్టీకి 50 శాతం, జనసేనకు 50 శాతం అనే సిద్ధాంతంతో తెలుగుదేశం కార్యకర్తలు అందరూ జనసేన జెండా మోసి అభ్యర్థిని గెలిపించుకున్నామన్నారు. కానీ గడిచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏ విధమైన న్యాయం చేయలేకపోతున్నానే బాధతో రూరల్ కో- ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ అబ్జర్వర్గా నియమించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని కోకో ఆర్డినేటర్గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ) రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో విభేదాలు తీసుకొచ్చి తనను రాజకీయంగా ఎదగడానికి లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించవలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీ జెండా తనపై కప్పి స్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ నియోజవర్గంలో పార్టీలో ఉన్నా కార్యకర్తలకు న్యాయం చేయలేకపోతున్నాన్న బాధ తనను వేధిస్తుందని వెల్లడించారు. అనేకమార్లు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి పెద్దల వద్దకు తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం రాను రాను కార్యకర్తల వద్ద తాను చులకన అయ్యే పరిస్థితి కనపడుతుందని అందువల్లనే తాను తన పదవికి రాజీనామా చేసి కేవలం కార్యకర్తగా కొనసాగుతానని పిల్లి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదేశించిన కార్యక్రమాలను అయినా తన శక్తివంచన లేకుండా చేస్తానని పిల్లి తెలిపారు.

**పిల్లి సేవలు అధిష్టానానికి తెలుసు. మాజీ ఎమ్మెల్యే వర్మ...**



కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న మనస్పర్ధలు సహజంగా వస్తాయని వాటిని కుటుంబం పరంగా తాము చక్కదించుకుంటామని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ తెలిపారు. పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వర్మ చేరుకున్నారు. సుదీర్ఘ సమయం పిల్లితో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న మనస్పర్ధలు పార్టీ శ్రేణులు వద్ద వస్తున్నాయని వీటన్నిటిని అధిష్టానం పరిష్కరిస్తుందని వర్మ తెలిపారు. అదేవిధంగా పిల్లి ఇప్పటివరకు పార్టీకి చేసిన సేవలు ఎన లేనివని ఎట్టి పరిస్థితుల్లోనూ సత్తిబాబును వదులుకునే పరిస్థితి పార్టీకి లేదని చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మత్రి పి నారాయణ సూచన మేరకు తాను పిల్లి దంపతులతో సుదీర్ఘంగా మాట్లాడానని ఒక వారం రోజుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు వీరితో చర్చిస్తారన్నారు. ఇది కేవలం కుటుంబంలో వచ్చిన చిన్న మనస్పర్ధగా మాత్రమే చూడాలని వర్మ అన్నారు.

# బిక్కవోలులో ఉచిత పశువైద్య శిబిరం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్ట్ 21 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పశుసంవర్ధక శాఖ,బిక్కవోలు గ్రామం నందు పశు వైద్యశాల ఆవరణంలో ఎంపీపీ తేతల సుమ కూటమినాయకులు పివి శివప్రసాద్ చౌదరి, పి శ్రీనివాస్ రెడ్డి, జీ త్రిమూర్తులు , ఒ వి కృష్ణ ల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరంలో 55 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, గర్భ నిర్ధారణ మరియు ఇతర వ్యాధులకు చికిత్స చేశారు, ఇక్కడికి విచ్చేసిన రైతులందరికీ ఖనిజ లవణ మిశ్రమాన్ని అందజేశారు,ఈ శిబిరంలో అధునాతనంగా వచ్చిన ఆల్ట్రా సోనో గ్రఫీ పరికరంతో చూడి నిర్ధారణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శిక్షణా కేంద్రం జాయిన్ డాక్టర్ వై వెంకటేష్ ,డిప్యూటీ డాక్టర్ టి పి మనోజ్ కుమార్, మండపేట పశు వైద్యులు,రాజమండ్రి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మక్కెన వెంకటేశ్వరరావు, అనపర్తి సహాయసంచకులు డాక్టర్ వై శ్రీనివాస్ రావు, బిక్కవోలు పశు వైద్యులు డాక్టర్ తిరుమలరావు, మండపేట పశు వైద్యులు మరియు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు






# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజాపేట,ఆగష్టు21(నిజంచెపుతాం) మండల కేంద్రానికి చెందిన పెద్దోళ్ల లచ్చుమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నమిల మహేందర్ గౌడ్,మల్లికార్జున్,బాబు, కనకయ్య,మల్లేశం, రవి,ప్రభాకర్,లక్ష్మణ్,అవినాష్, చింటూ,నాని, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

